VISALAANDHRA Phone 6376

ఉదయం

Regd. No. H. 203

విశాలాంధ్ర

నంపుటి 17, నంచిక 228] విజయవాడ 29—11—1967 బుధవారం [6 పేజీలు 12 పై.

"విశాలాంధ్ర" చందా వివరాలు

స్పెషల్ కన్సెషనురేటు నవంబరు ఆఖరు వరకు మాత్రమే

	శెండు ద్వారా		పోస్టు ద్వారా
సంవత్సరానికు.	40 00	...	రు. 45-00
6 నెలలకు	రు. 21 00	...	రు. 23-0
3 నెలలకు	రు. 11 00	...	రు 12-00

హైద్రాబాద్‌లో నిషేధాజ్ఞల ఉల్లంఘనకు ప్రతిపక్షాల నిర్ణయం

హైద్రాబాద్, నవంబరు 28

రాజధాని నగరంలోని పార్కులపై, సుల్తాన్ బజార్‌లో విధించిన నిషేధాజ్ఞలను ఉల్లంఘించి రేపు సాయంత్రం ప్రదర్శనలు జరుపాలని కమ్యూనిస్టు, యస్. యస్. పి. యస్ పి మజ్లిస్, మార్క్సిస్టు పార్టీల ప్రతినిధులు నేడు నిర్ణయించారు. పశ్చిమ బెంగాల్ ఐక్యసంఘటన ప్రభుత్వాన్ని రద్దుచేసిన నిరంకుశ చర్యకు నిరసనగా ఈ ప్రదర్శనలు జరుగుతాయి.

రాష్ట్రంలోని పలు కేంద్రాల్లో వైద్య ఉద్యోగుల నిరాహారదీక్షలు

రిట్రెంచిమెంట్లకు నిరసన: ఏకసభ్య వేతనసంఘ సిఫారసులు రద్దు చేయాలని డిమాండ్

ఆంధ్ర జన ద్వితీయఘట్టం ప్రారంభం

విజయవాడ, నవంబరు 28

రిట్రెంచిమెంట్లను నిరసిస్తూ, ఏకసభ్య వేతన సంఘం నివేదికను రద్దుచేసి, ద్విపక్ష సంప్రదింపుల ద్వారా జీతనాతాల నిర్ణయం చేయాలని డిమాండు చేస్తూ, ఆంధ్రప్రదేశ్ వైద్య ఉద్యోగుల సంఘం ఆదేశంమేరకు నేడు రాష్ట్రమంతటా వివిధ కేంద్రాలలో వైద్య ఉద్యోగులు నిరాహారదీక్షలు ప్రారంభించారు.

ఆంధ్రప్రదేశ్ వైద్యోద్యోగుల సంఘ విజ్ఞప్తి మేరకు విజయవాడ శాఖ సర్వసభ్య సమావేశనిర్ణయం ప్రకారం నేటినుండి మూడురోజుల పాటు యిక్కడ వైద్యోద్యోగుల నిరాహారదీక్షలు ప్రారంభమయాయి

విజయవాడశాఖ సమావేశం నవంబరు 26న అధ్యక్షులు శ్రీదూరాడపోతారామయ్య అధ్యక్షతన జరిగింది. బ్రాంచి యూనియన్ కార్యదర్శి శ్రీ ఎం. అమృతరావు సహాయ కార్యదర్శి శ్రీ కె. మధ్వరావు, ఉపాధ్యక్షులు శ్రీ డి గుడుపుడు, శ్రీ పి. హెచ్. దేవయ్య, శ్రీ బిపిచ్ ప్రభృతులు నిరాహార దీక్షలో పాల్గొన్నారు. 30 వ తేదీన ఒకరోజు మాత్రమే నిరాహారదీక్షలో పాల్గొనుటకు మరి కొంత మంది పేర్లు యిచ్చారు.

నేటి ఉదయం 8 గంటలకు హాస్పిటల్ సిబ్బంది ఊరేగింపుగా బయలుదేరి నినాదాలు యిస్తూ ఔటిపోరియంవద్దకు వచ్చారు. తరువాత నిరాహార వ్రతం ప్రారంభించబడింది. (వి. వి.)

వైద్యోద్యోగుల సంఘ ఆదేశానుసారం నేటినుండి స్థానిక టి. బి. ఔటిపోరియం గేటు ముందు నిరాహారదీక్ష పూనాను.

నిరాహారదీక్షలో మంగళగిరి బ్రాంచి సంఘ కార్యదర్శి శ్రీ ఎ. వి. శివరామకృష్ణయ్య, జిల్లా బ్రాంచిసంఘ సభ్యులు శ్రీ ఏ. అమ్మన్న, శ్రీమతి ధనలక్ష్మి మూడు రోజులు నిరాహారదీక్షలో పాల్గొంటారు.

వీరికి సానుభూతిగా యీరోజు శ్రీమతి అనూయా కే యన్ గంగాజా, శ్రీమతి యం. సుబ్బులు, శ్రీ యల్. నరసింహారావు నిరశన వ్రతం జరుపుతారు.

యూనియన్ ఆఫీసు నుండి వైద్యోద్యోగులంతా ఊరేగింపుగా బయలుదేరి నినాదాలు యిస్తూ ఔటిపోరియంవద్దకు వచ్చారు. తరువాత నిరాహార వ్రతం ప్రారంభించబడింది. (వి. వి.)

వైద్య ఉద్యోగుల డిమాండ్‌లు

వైద్య ఉద్యోగుల దీర్ఘకాలం కోరుతున్న కొన్ని డిమాండ్‌లు:

1. రిట్రెంచిమెంటును, పగసాధింపుధోరణులను నిలుపుదల చేయాలి 2. ఉద్యోగులను ఎటువంటి డిస్మిస్ చేయడాన్ని సస్పెండ్ చేయడాన్ని ఉపసంహరించుకోవాలి. 3. పీబ్బందిని పెంచాలి 4. సీనియారిటీ ప్రాతిపదికపై ప్రమోషన్లు ఇవ్వాలి. 5. కేంద్రంతో సమానంగా డి. ఎ. ఇవ్వాలి. 6. కృష్ణారావు ఏకసభ్య వేతన సంఘ నివేదికను రద్దుచేయాలి. 7. వేతన స్కేళ్ళలోని లోనుగులను తొలగించి ద్విపక్ష ఒప్పందాలద్వారా వేతనస్కేళ్ళను పునర్వ్యవస్థీకరించాలి. 8. రిస్క్ అలవెన్సు ఇవ్వాలి 9. గృహవసతి కల్పించాలి.

ఏలూరులో

ఏలూరు నవంబరు 27

గత 2, 3 ఏళ్ళుగా అసంతృప్తిగా

(మిగతా 2 వ పేజీలో)

మంగళగిరిలో

మంగళగిరి వైద్యోద్యోగులు రాష్ట్ర

డిసెంబరు 7 న బీహార్ గవర్నర్‌గా కుసుంగో పదవీ స్వీకారం

న్యూఢిల్లీ, నవంబరు 28

బీహార్ గవర్నర్ పదవీ బాధ్యతలను శ్రీ విద్యానంద కుసుంగో, శ్రీ ఎం. అనంతశయనం అయ్యంగార్ నుండి డిసెంబరు 7 వ తేదీన తీసుకుంటారని వేదిక్కడ తెలియవచ్చింది.

చావన్ తడాఖా!



ప్రజల మీద దండప్రయోగాలూ - మాజీ మహారాజులకు దాసోహాలూ!

—శంకర్స్ వీక్లీ కొటేషన్సుతో

రాజధానిలో నిషేధాజ్ఞల విధింపుకు శ్రీ గౌడ్ నిరసన

హైదరాబాద్, నవంబరు 28

దీర్ఘకాలంగా అపరిష్కృతంగావున్న వైద్య ఉద్యోగుల కోర్కెలను నిర్లక్ష్యం చేయడమేగాక నిరసన తెలిపే న్యాయమైన ప్రేడ్ యూనియన్ హక్కును హరిస్తూ సచివాలయం ఎదుట నేడు ప్రారంభంకావలసిన నిరసనదీక్షను నిషేధించడం ప్రభుత్వానికి అవమానకరం అని ప్రదేశ్ వైద్య ఉద్యోగుల యూనియన్ అధ్యక్షులు డాక్టర్ రాజబహదూర్‌గౌడ్ నేడొక పత్రికా ప్రకటనలో విమర్శించారు.

ప్రదేశ్ యూనియన్ విజయవాడనుండి రాష్ట్ర వ్యాప్తంగా జరిగే ఆందోళనలో భాగంగా సచివాలయం ఎదుట 20 మంది సభ్యులు నేటి నుండి 3 రోజులపాటు నిరాహారదీక్ష జరుపనున్నట్లు తెలిపింది. అయితే ప్రభుత్వం నిరంకుశంగా నిషేధాజ్ఞలు విధించింది.

ప్రభుత్వం యొక్క నిర్లక్ష్య వైఖరిని, నిరంకుశ చర్యలను వైద్యఉద్యోగుల యూనియన్ సమర్థించలేదని శ్రీ గౌడ్ హెచ్చరించారు.

ఈ పరిస్థితి దృష్ట్యా డిసెంబరు 15 న ఒకరోజు సమ్మె జరపవలసిందిగా వైద్య ఉద్యోగుల యూనియన్‌కు ఆయన సూచించారు. ప్రభుత్వం వాంచి-చినజీయరు రాష్ట్ర వ్యాప్త సమ్మె జరుగుతుందని ఆయన హెచ్చరించారు.

కార్మికవర్గానికి ఎ. పి. టి. యు. సి. హెచ్. ఎం. టి. నాయకుల పిలుపు

హైదరాబాదు, నవంబరు 27

ప్రజల తీర్పును వ్యతిరేకించి పశ్చిమ బెంగాల్ ప్రభుత్వాన్ని రద్దుచేసిన గవర్నర్ రాజకీయ కుతంత్రాన్ని విమర్శిస్తూ నేడు ఇక్కడ ఎ. పి. టి. యు. సి. ప్రధాన కార్యదర్శి శ్రీ ఎన్. వత్సవాయలరెడ్డి, హెచ్. యం. సి. అధ్యక్షులు శ్రీ యస్. జి. గిరి, హెచ్. యం. సి. కార్యదర్శి శ్రీ శశి సింహారెడ్డి సంయుక్తంగా ఒక ప్రకటన విడుదల చేశారు.

దేశంలోని గుత్త పెట్టుబడిదారులు, కాంగ్రెసు నాయకులు రాష్ట్రపతి నియమించిన తొత్తులద్వారా బెంగాల్ ప్రభుత్వాన్ని రద్దు చేయించి తిరిగి అవమానకరమైన కాంగ్రెసు అధికారాన్ని ప్రజలపై రుద్ద జూస్తున్నారని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

కేంద్రప్రభుత్వ కీలుబొమ్మ డా॥ హెచ్.సి. రుపాకి బలంతో బెంగాల్ ప్రభుత్వ అధినేతగా నియమించి నందుకు నిరసనగా సార్వత్రికంగా ఈ నెల 29 వ తేదీన అన్ని ప్రేడ్ యూనియన్‌లు సమ్మెను జరిపేందుకు తీర్మానించాయని. అందుచే రాష్ట్రంలోని అన్ని ప్రేడ్ యూనియన్‌లు ఈ నెల 29 వ పెద్ద ఎత్తున ప్రదర్శనలు జరపాలని పిలుపు కోరారు.

విశాఖలో

నవంబరు 29 న సార్వత్రికంగా జరుగుతున్న నిరసన ప్రదర్శనల్లో భాగంగా రేపు విశాఖపట్నంలోని యునివర్సిటీ స్టేడియంలో కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యాన బహిరంగసభ జరుగుతుంది.

కంకిపాడులో

బెజవాడ, నవంబరు, హరియాణా గవర్నర్ నిరంకుశ చర్యను నిరసనగా కంకిపాడులో ఐక్యప్రజాసమితి ఆధ్వర్యాన 29 వ తేదీ సాయంత్రం 5 గంటలకు కంకిపాడులో నిరసనసభ జరుగుతుంది.

కమ్యూనిస్టు, మార్క్సిస్టు నాయకులు ఉపన్యసిస్తారు.

జనవరి 18 న బీహార్ శాసనసభ సమావేశం

మంత్రివర్గం సలహాకు గవర్నర్ సమ్మతి

పాట్నా, నవంబరు 27

1968 జనవరి 18 న రాష్ట్ర శాసన సభను సమావేశ పరచాలన్న ఐక్యసంఘటన మంత్రివర్గం సలహాకు గవర్నర్ శ్రీ అనంతశయనం అయ్యంగార్ తన అమోదం తెలిపినట్లు రాజభవన్ వర్గాలద్వారా నేడు తెలియ వచ్చింది

ఇది బడ్జెట్ సమావేశం. ఉభయ సభల సంయుక్త సమావేశంలో కొత్త గవర్నర్ శ్రీ విద్యానందకుసుంగో ప్రసంగిస్తారు.

రాష్ట్ర గవర్నర్ పదవినుండి విరమిస్తున్న శ్రీ అయ్యంగార్ యీ నెల 30 వ తేదీన న్యూఢిల్లీకి తిరిగి వెళ్ళిపోతున్నారు. డిసెంబర్ 7న కొత్త గవర్నర్ పాట్నా వస్తారు

డిసెంబరు 3 న ప్రజాస్వామ్య రక్షణ దినం జరపాలని జనసంఘ్ పిలుపు

న్యూఢిల్లీ, నవంబరు 28

ప్రజాస్వామ్య రక్షణదినాన్ని డిసెంబరు 3 వ తేదీన జరపాలనిందిగా వేదిక్కడ సమావేశమైన జనసంఘ్ పార్లమెంటరీ సంఘం పిలుపు నిచ్చింది.

పెరిగిపోతున్న ఆహార ధరలు

లోక్ సభలో సభ్యుల ఆందోళన

న్యూఢిల్లీ, నవంబరు 28

దేశంలో పెరిగిపోతున్న ఆహార ధాన్యాల ధరలపట్ల నేడు లోక్‌సభలో పలువురుసభ్యులు ఆందోళన వెలిబుచ్చారు. ధరలు అదుపులో పెడతామని ఈ మధ్య ముఖ్యమంత్రి హామీ ఇచ్చిన తరువాత ధరలు మరింతగా పెరిగాయని సభ్యులు విమర్శించారు.

సభ్యుల ప్రశ్నలకు జవాబు చెబుతూ కేంద్ర ఆహారమంత్రి శ్రీ జగజీవన్‌రామ్ దేశంలో కరవు పంట తరుణంలో ఎంతలా బాగానుండిన దృష్ట్యా, మార్కెట్ సౌకర్యాలు బాగున్న దృష్ట్యా ధరలు తగ్గగలవని ఆశ కలదని వెలిబుచ్చారు.

అంతకుముందు సహాయమంత్రి శ్రీ ఎ. పి. జెంకే ప్రశ్నలకు జవాబు చెబుతూ గతంలోని ఏసంవత్సరంకన్నా ఈ సంవత్సరం 5, 6 రెట్లు అధికంగా ఆహారధాన్యాలు మార్కెట్‌లోకి వచ్చాయని అన్నారు.

జీవితావసర వస్తువుల చట్టాన్ని సవరించటం ద్వారా కొంతమేరకు ధరలు పెరుగుదలను అరికట్టవచ్చనీ, కొద్దిరోజులలో ఇందుకు సంబంధించిన బిల్లు పార్లమెంటులో ప్రవేశపెట్టబడగలదని శ్రీ జగజీవన్ రామ్ తెలియజేశారు.

దేశవ్యాపితంగా నిరసనప్రదర్శనలు నేడే

బెంగాల్, హర్యానా ఐక్యసంఘటనప్రభుత్వాలరద్దుచేసిన కేంద్రప్రభుత్వానిచర్యకు వ్యతిరేకంగా ప్రజలతీర్పు

న్యూఢిల్లీ, నవంబరు 28

కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వ నాయకుల ఆదేశాల మేరకు, పశ్చిమ బెంగాల్ ఐక్యసంఘటన ప్రభుత్వాన్ని రద్దుచేసి, శ్రీ ఘోష్ నాయకత్వాన కీలుబొమ్మ ప్రభుత్వాన్ని నెలకొల్పిన బెంగాల్ గవర్నర్ చర్యకు, అలాగే కాంగ్రెసేతర ఐక్యసంఘటన ప్రభుత్వాలకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం సాగిస్తున్న కుట్రలకు, వ్యతిరేకంగా, దేశవ్యాపితంగా రేపు నిరసన ప్రదర్శనలు సభలు, సమావేశాలు జరుగనున్నాయి.

రేపు జరిగే నిరసన ప్రదర్శనలలో పాల్గొనవలసిందిగా దేశంలోని ప్రజాతంత్ర వాదులందరికీ, కమ్యూనిస్టు, మార్క్సిస్టు, ఎస్. ఎస్. పి. భారతీయ క్రాంతిదళ్ ఫార్వర్డ్ బ్లాక్ పార్టీల నాయకులు, వివిధ కార్మిక సంఘాల నాయకులు సంయుక్తంగా విజ్ఞప్తి చేశారు.

ఘోష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగానూ, బెంగాల్ ప్రజల అభిమానాన్ని చూరగొన్న ఐక్యసంఘటనకు అండగానూ, ప్రజాభిప్రాయాన్ని సమీకరించి, ప్రజా శక్తిని ప్రదర్శించేందుకు అన్ని రాష్ట్రాలలో, సన్నాహాలు పూర్తయ్యాయి.

పోలీసు బలగాలను ప్రయోగించి, నిషేధ ఉత్తర్వులను జారీచేసి ప్రజావాణి నోరు నొక్కేందుకు, ప్రజల ప్రాథమిక హక్కులను కాలరాచేందుకు, కేంద్రప్రభుత్వం, ఆయా రాష్ట్రాలలోని కాంగ్రెస్ ప్రభుత్వాలు సకల ప్రయత్నాలు కావిస్తున్నాయి.

పంజాబ్‌లో మైనారిటీ ప్రభుత్వాన్ని ఎందుకు ఏర్పరచినట్లు?

ప్రధాని ప్రకటన చేయాలని శ్రీ భూపేష్ డిమాండ్

న్యూఢిల్లీ, నవంబరు 28

ముఖ్యమంత్రి పదవినుండి వైదొలగుతూ, శ్రీ గుర్నాంసింగ్ సూచించిన విధంగా పంజాబ్‌లో మధ్యంతర ఎన్నికలు జరపటానికి మారుగా, ఆ రాష్ట్రంలో మైనారిటీ ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయటానికి దారితీసిన కారణాలపై ఒక ప్రకటన చేయవలసిందిగా ప్రధాని పతి ఇందిరాగాంధీని నేడు రాజ్యసభలో కమ్యూనిస్టు సభ్యులు శ్రీ భూపేష్‌గుప్తా డిమాండ్ చేశారు

శ్రీ గుప్తా ప్రసంగిస్తూ మధ్య ప్రదేశ్‌లో మంత్రివర్గ సంక్షోభం ఏర్పడి నప్పుడు ప్రధాని మధ్యంతర ఎన్నికలకు సుముఖతను ప్రదర్శించారని తెలిపి ఇప్పుడు ప్రధాని మనసు మార్చుకొని కాంగ్రెస్ మద్దతుతో మైనారిటీ ప్రభుత్వాలను ఏర్పరచి, ఇద్దరా కాంగ్రెస్ పాలనను కొడిదారిని ప్రవేశపెట్టాలని అభిప్రాయపడుతున్నారా? ప్రజాభిప్రాయ పరీక్షకు నిలబడకూడదని అనుకుంటున్నారా? అని ప్రశ్నించారు.

శ్రీ గుప్తా ప్రసంగిస్తున్న సమయంలో ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ జోక్యం కల్గించుకొని, జననవరిలో తనకు మెజారిటీలేదని తెలియగానే శ్రీ గుర్నాంసింగ్ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా ఇచ్చారని, ఆ తర్వాత రాష్ట్ర రాజకీయ పరిణామాలు, పత్రికలలో ఏమి వార్తలు వచ్చినప్పటికి తానేమీ చెప్పవలసి లేదని అన్నారు.

శ్రీ భూపేష్‌గుప్తా పంజాబ్ పరిణామాలను దర్శకు తెలుపవలసిన అవసరం ఉందని తెలిపారు. పంజాబ్ సమస్యపై శ్రీ భూపేష్‌గుప్తా తీసుకువచ్చిన సావధానతీర్మానానికి అనుమతివ్వటమా లేదా అనేదాన్ని ఎరికిలిస్తానని, సభాధ్యక్షులు శ్రీ వి. వి. గిరి చెప్పారు.

ఐక్యసంఘటన పునరుద్ఘాటన

నవంబరు 29, 30 తేదీలలో ప్రదర్శనలు, హర్తాళ్ జరుగుతాయని

కలకత్తా నవంబరు 27

బెంగాల్ ఐక్యసంఘటన ప్రభుత్వాన్ని కేంద్రం అరాజకంగా రద్దు చేసినందున నిరసనగా బెంగాల్ అంతటా నవంబరు 29న ప్రదర్శనలు జరుగుతాయని, అవసరమైతే అంటే నవంబరు 30 సార్వత్రికసమ్మె, హర్తాళ్ జరుగుతాయని ఐక్యసంఘటన నేడు పునరుద్ఘాటించింది.

నవంబరు 30న చేయతలపెట్టిన సార్వత్రికసమ్మె, హర్తాళ్ జరుగుతుందనీ ఒక వేళ ఐక్యసంఘటనగాని, రాష్ట్రప్రభుత్వాలు సమితిగాని అవసరమని తలిస్తే తరువాత కూడా కొనసాగుతుందనీ ఈ ప్రకటనలో వుంది.

ధర్మవీరను బర్తరఫ్ చేయాలి

రాష్ట్రపతికి 72 మంది పార్లమెంటు సభ్యుల వినతిపత్రం

న్యూఢిల్లీ నవంబరు 28

బెంగాల్ ప్రజాస్వామ్యాన్ని పద్మజా నాయుడు గవర్నరు ధర్మవీరను బర్తరఫుచేయాలంటూ డిమాండ్ చేస్తూ 72 మంది పార్లమెంటు సభ్యులు రాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుసేన్‌కు నేడొక వినతిపత్రాన్ని సమర్పించారు. దానిపై సంతకాలు చేసిన వారిలో స్వతంత్ర పార్టీ సభ్యులు తప్ప మిగిలిన అన్ని ప్రతిపక్షాలకుచెందిన సభ్యులు ఉన్నారు.

శ్రీయుతులు డాంగే భూపేష్‌గుప్తా సమరూపాయే, జ్యోతిర్మయీబోసు, ఇంద్రజిత్ గుప్తా, కుంతీ, సామంత బోసు, జ్యోతిర్మయీబోసు, ఇందూలాల్ యాగ్నిక్, పెర్టీ ముల్లా, రామమూర్తి, అనంతన్ నంబియార్, యష్‌పాల్ సింగ్, కృష్ణమూర్తి ఎళయపెరుమాళ్ ఆ పత్రంపై సంతకాలు చేశారు.

ఢిల్లీలో విద్యార్థి యువజన నాయకుల అరెస్ట్

న్యూఢిల్లీ, నవంబరు 28

పశ్చిమ బెంగాల్ ఐక్య సంఘటన ప్రభుత్వాన్ని రద్దు చేయటం వల్ల నిరసన తెల్పుతూ, పార్లమెంటు భవనం ఎదుట ప్రదర్శన జరిపేందుకు బస్సులో వెళ్తున్న యువజన, విద్యార్థి నాయకులను నేడిక్కడ పోలీసులు అరెస్టు చేశారు

అరెస్టయిన వారిలో అఖిల భారత యువజన సమాఖ్య ప్రధాన

(మిగతా 7 వ పేజీలో)

విజయవాడలో సైకిళ్ళ ప్రదర్శన

విజయవాడ, నవంబరు 28

పశ్చిమబెంగాల్ ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేసిన కేంద్ర ప్రభుత్వ చర్యకు నిరసనగా నవంబరు 29 వ తేదీ సాయంత్రం 6 గంటల నుండి గవర్నరుపేటలోని కమ్యూనిస్టుపార్టీ కార్యాలయం నుండి నల్లజెండాలతో సైకిళ్ళ ప్రదర్శన జరుపు దేయబడుతుంది.

ప్రదర్శన అనంతరం రాత్రి 8 గంటలకు కార్మికభవనం పెంబర్తిలో బహిరంగసభ జరుగుతుంది. సభలో జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ దాసరి నాగభూషణరావు, సంయుక్త సోషలిస్టు పార్టీ నాయకులు శ్రీ తోట్నంగద్ద రామలింగయ్య, ప్రజాసోషలిస్టుపార్టీ నాయకులు డా. డి లక్ష్మీనారాయణ, ప్రజాసారథి నాయకులు శ్రీ ప్రకాశ చంద్ర శతపతి ప్రసంగిస్తారు.

విశాఖలో

నవంబరు 29 న సార్వత్రికంగా జరుగుతున్న నిరసన ప్రదర్శనల్లో భాగంగా రేపు విశాఖపట్నంలోని యునివర్సిటీ స్టేడియంలో కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యాన బహిరంగసభ జరుగుతుంది.

కంకిపాడులో

బెజవాడ, నవంబరు, హరియానా గవర్నర్ నిరంకుశ చర్యను నిరసనగా కంకిపాడులో ఐక్యప్రజాసమితి ఆధ్వర్యాన 29 వ తేదీ సాయంత్రం 5 గంటలకు కంకిపాడులో నిరసనసభ జరుగుతుంది.

కమ్యూనిస్టు, మార్క్సిస్టు నాయకులు ఉపన్యసిస్తారు.

వరద బాధితులకు సహాయం చేయండి

"మునుపెన్నడూ ఎరుగని కరువును గత రెండేళ్ళలో అసమాన శక్తితో మనం ఎదుర్కొన్నాము. ఇప్పుడు ఉధృతమైన వరదల వలన దేశంలోని చాలా ప్రాంతాలలో పోరర ప్రజలు నిలువ నీడలేకుండా వున్నారు. వారికి మన సహాయం కావాలి. ఆపదలో వున్న స్త్రీ పురుషులకు, పిల్లలకు కావలసిన సహాయం అందజేయటానికి ప్రధాన మంత్రి జాతీయ సహాయ నిధికి ఉదారంగా విరాళ మివ్వమని మీకు విజ్ఞప్తి చేస్తున్నాను."

— ఇందిరా గాంధి

ప్రధాన మంత్రి జాతీయ సహాయ నిధికి ధారాళంగా విరాళ మివ్వండి.

విరాళాలను ఈ క్రింది అడ్రసుకు పంపండి.

పి. కె. దవే,

ప్రధాన మంత్రి జాతీయ సహాయ నిధి

ప్రధాన మంత్రి సచివాలయం న్యూఢిల్లీ.

Davp 67/F 4

సైప్రస్ చుట్టూ టర్కీ బలగాలు

యుద్ధ నౌకల ఆగమనం

ఇస్తాంబుల్ నవంబరు 28

సైప్రస్‌కు 5 మైళ్ళ దూరంలో నేడు కీలక్షణాత్ యుద్ధ నౌకలు కనిపించాయనీ అయితే కోర్పిన్‌నుండి టర్కీ నౌకా యూనిట్లు నేడు బయలుదేరటం జరిగిందనీ సైప్రస్ ప్రభుత్వం వెలువరించిన ఒక ప్రకటన పేర్కొంది.

ఇందులో 6 విధ్వంస నౌకలూనా యి ఇప్పుడు టర్కీ రేవునుండి నిన్నరాత్రి వివిధ నౌకలు ఇలాంతర్గాములు బయలుదేరాయి గత కొన్ని రోజులుగా సైప్రస్‌చుట్టూ లక్షమందికి పైగా టర్కీ సైనికులు సమకరించబడ్డారు.

వీరు సైప్రస్ కలిసి నిమిత్తం ఉత్తర్వులకై ఎదురు చూస్తున్నట్లుగా నిద్రగా ఉన్నారు.

పౌరహక్కుల హరింపు: సైనిక బలప్రయోగం

బెంగాల్ పరిణామాలపై భారత ప్రధానికి ప్రపంచ కార్మిక సమాఖ్య నిరసన

ప్రాగ్, నవంబర్ 28

భారత ప్రజల పౌరహక్కుల హరింపును, కార్మిక సంఘాల కార్యకర్తల నిర్బంధాన్ని నిరసిస్తూ, ప్రపంచ కార్మిక సమాఖ్య తన తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నది. పారిశ్రామిక ప్రాంతాలలో పౌరహక్కులను హరిస్తూ సైనికాజ్ఞలు అమలు పరచడాన్ని వందల వేల సంఖ్యలో కార్మికులను అరెస్టు చేయడాన్ని, సైనిక జోక్యాన్ని వలనూ తీవ్రంగా నిరసిస్తామని, సమ్మెను బెంగాల్ ప్రజల న్యాయమైన ప్రజాస్వామ్య ఆకాంక్షలను అణచివేసేందుకు కొన్నాళ్లుగా సైనికులు దాడి చేసినట్లు, పీటి పరిణామంగా అనేకమంది గాయపడ్డారు, ఎంతోమంది మృతిచెందారు.

"నిర్బంధించబడిన వారందరినీ వెంటనే విడుదలచేయాలని, పౌర హక్కులు పూర్తి పునరుద్ధరింపబడాలని, ప్రపంచ కార్మిక సమాఖ్య డిమాండు చేస్తున్నది"అని యీ తంతిలో చెప్పబడింది.

బెంగాల్ ప్రభుత్వ రద్దుపై వాయిదా తీర్మానం

నెల్లూరు మునిసిపల్ కౌన్సిల్‌లో శ్రీ రామకోటయ్య ప్రతిపాదన

నెల్లూరు, నవంబర్ 28

హరియానా, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలలో ప్రజలచే ఎన్నుకోబడి పరిపాలన సాగిస్తున్న మంత్రివర్గాలను కాసనసభలో బలాబలాలు లేకముందే కేంద్ర కాంగ్రెసు ప్రభుత్వం రాజ్యాంగమర్మాలకు విరుద్ధంగా గవర్నర్ల ద్వారా బర్తరఫ్ చేయించింది దానితో ప్రజాస్వామ్య వ్యవస్థకే ప్రమాదం ఏర్పడింది, అందుచేత దేశ రాజకీయ పరిస్థితులను మందు దృష్టించాలి. మిగతా ఎక్కడనున్నా వాయిదా వెయ్యాలని సూచనగా ఎన్నికైన నెల్లూరు మునిసిపల్ కౌన్సిల్ సమావేశంలో శ్రీ సి. రామకోటయ్య వాయిదా తీర్మానం ప్రవేశపెట్టారు.

తీర్మానాన్ని తర్వాత తీసుకునేందుకు వీలార్యతిచ్చి అంగీకరించారు.

కేంద్ర ప్రభుత్వం, దాని తాబేదార్లయిన గవర్నర్లు రాజ్యాంగ సూత్రాలను, ప్రజాస్వామ్య వ్యవస్థను ఎలా మంటగలుపుతున్నారో తీర్మాన ప్రతిపాదకులు తూర్పారబట్టగలరని తీర్మానం నిర్వహించారు.

తీర్మానాన్ని బలపరుస్తూ శ్రీయుతులు గంగిరెడ్డి రామిరెడ్డి, శేరే రాయుడు, సి. వి. నరసింహం, యస్. వి. కృష్ణయ్య శ్రీమతి పి. రాజ్యలక్ష్మి ప్రసంగించారు. వ్యక్తిగతిస్తూ శ్రీయుతులు ఏమగారెడ్డి, బండి రమణారెడ్డి ప్రభృతులు మాట్లాడారు. తీర్మానం 7.25 వోట్లతో వీగిపోయింది.

సమావేశానికి మునిసిపల్ కౌన్సిల్ చైర్మన్ శ్రీ అనం వెంకటరెడ్డి అధ్యక్షత వహించారు. సమావేశ ప్రారంభంలో అల్డర్‌మన్‌గా ఎన్నికైన సత్యం శ్రీయుతులు కానం వెంకట సుబ్బారెడ్డి, ప్రతి నరసింహం ప్రమాణాస్వీకారం చేశారు.

తర్వాత కీర్తిశేషులు శ్రీ ఎ. పి. సుబ్బారెడ్డి, రామమనోహర్ లోహియా, డాక్టర్ పుట్టపర్తి రామచంద్రారెడ్డిగార్ల అకాల మరణానికి సంతాపం తెలియజేస్తూ, సభ్యులంతా రెండు నిమిషాలు లేచి నిలబడ్డారు. వారి కుటుంబాలకు సానుభూతి తెలియజేశారు.

సింహళ రూకా విలువ తగ్గింపు

73 - 50 వోట్లతో పార్లమెంటు ఆమోదం

కొలంబో, నవంబర్ 21

సింహళ దేశపు రూపాయి విలువను 20% తగ్గించాలన్న ప్రభుత్వ నిర్ణయానికి, 73 50 వోట్లతో సింహళ పార్లమెంటు ఆమోదం ఈరోజు లభించింది.

గోయిదారంగాను ప్రారంభమైన పార్లమెంటు సమావేశం 20 గంటలగాటు ఎడతెరపి లేకుండా జరిగింది.

రూకా విలువ తగ్గింపును మార్క్సిస్టులు సమర్థించారు. అనేకమంది ప్రతిపక్ష సభ్యులు విచారించారు. రూకా విలువ తగ్గింపును వమనేంగా కార్మికులు, ఉద్యోగుల జీతాలను పెంచాలని, విలువ తగ్గింపు పూర్వ దశను ధరల నియంత్రణ చేయాలని ప్రతిపక్ష సభ్యులు డిమాండ్ చేశారు.

పై కనిపిన దర్శనాలు ప్రభుత్వం తీసుకోకపోయినట్లయితే, కార్మికులు శక్తివంతంగా ప్రభుత్వాన్ని ప్రతిఘటిస్తారని ప్రతిపక్ష తరపున డాక్టర్ కొల్విన్ డి. సిల్వా హెచ్చరించారు.

5 వేల సింహళ టెలిగ్రాఫ్ ఉద్యోగుల సమ్మె ప్రారంభం

భారత,సింహళ దేశాలమధ్య టెలిఫోన్ సౌకర్యాలకు భంగం

కొలంబో, నవంబర్ 28

సింహళ దేశం అంతటా పనిచేస్తున్న 5 వేలమంది టెలిగ్రాఫ్ ఉద్యోగులు గత అర్ధరాత్రినుండి దేశవ్యాప్తంగా సమ్మె ప్రారంభించారు.

అందువల్ల భారత,సింహళ దేశాల మధ్య టెలిఫోన్, టెలిగ్రాఫ్, టెలిప్రింటర్ సర్వీసులు దెబ్బతిని నిల్చిపోయాయి.

తమ వేతన పథకం మీద 15 శాతం అలవెన్సు ఇవ్వాలని, వారు కోరుతున్నారు. విదేశీ కేబుల్ సర్వీసులు, ఆకస్మికంగా టెలిప్రింటర్ సర్వీసులకూడా ఈ సమ్మెవల్ల అంతరాయం కలిగింది.

కొలంబోలోని కేంద్ర టెలిగ్రాఫ్ కార్యాలయాన్ని పోలీసులు, సైనికులు కాపలా కాస్తున్నారు.

గ్రీస్ టర్కీలకు భారత్ విజ్ఞప్తి

సైప్రస్ సమస్యపై సహనాన్ని పాటించమని

న్యూయార్క్, నవంబర్ 27

సైప్రస్ సమస్యపై తమ మధ్యగల వివాదాల విషయంలో టర్కీ,గ్రీస్ సహనం వహించాలని భారతదేశం విజ్ఞప్తి చేసింది.

శనివారం ఉదయమదేశాలకు పంపిన విజ్ఞప్తి ఈ రోజు వర్తకులకు విడుదలయ్యింది.

సైప్రస్ సార్వభౌమాధికారాన్ని, స్వాతంత్ర్యాన్ని భారతదేశం గుర్తించుకున్నదని, సాధారణ పరిస్థితులను తిరిగి ఏర్పరచడం కోసం, అన్నిపక్షాలు పరస్పర సహకారంతో యత్నించాలని కోరింది.

మకారియోస్ ప్రకటన

సైప్రస్ సమస్యపై యుద్ధం ప్రారంభమైతే, కాదనే అభిప్రాయాన్ని సైప్రస్ అధ్యక్షుడు మకారియోస్ ఈ రోజు వ్యక్తంచేశారు ఉభయాలు పంపిన ప్రతిపాదికి దర్పణ జరిపిన అనంతరం ఆయన పత్రికలవారితో మాట్లాడుతూ సైప్రస్‌నుండి గ్రీస్ సైన్యాల ఉపసంహరణకు ప్రయత్నిస్తారని చెప్పారు.

మైసూర్ ఉప ఎన్నికలో పి.ఎస్.పి. అభ్యర్థి విజయం

బెంగుళూరు, నవంబర్ 27

మైసూరు శాసనసభకు తిప్పూర్ నియోజకవర్గం నుండి పి. యస్. పి. పక్షపు శ్రీ పి. యల్. శివన్న గెల్చినట్లు తెలియవచ్చింది.

ఈ నియోజకవర్గం నుండి గెలిచిన కాంగ్రెస్ శాసనసభ్యుని మృతివల్ల ఈ ఉప ఎన్నిక జరుపవలసి వచ్చింది.

వైద్య ఉద్యోగుల నిరశన

(1 వ పేజీ తరువాయి)

మిగిలిపోయిన వైద్యోద్యోగుల డిమాండు సాధన నిమిత్తం రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలో 2వ దశగా ఏలూరు గవర్నమెంట్ హాస్పిటల్ ఎదుట ఈనెల 21 నుండి 30 వరకు వైద్యోద్యోగులు దీక్షాలాపి నిరాహార దీక్షకు కూర్చుతారు (ఎ. వి.)

కడపలో సభ

వైద్యఉద్యోగుల డిమాండ్లను బలపరుస్తూ జిల్లా గ్రేడ్ యూనియన్ కౌన్సిల్ ఆధ్వర్యాన కడప బస్ స్టాండ్‌లో, 26 వ తేదీ బహిరంగసభ జరిగింది. కడప వైద్య ఉద్యోగులు జిల్లా అధ్యక్షులు పి. సి. రెడ్డి పి. వెంకటసన్ కు సమ్మె నోటీసు యిచ్చారు.

6 ఏండ్లుగా పట్టించుకోని హెల్త్ విజిటర్ యూనియన్ ఉపాధ్యక్షులు అయిన శ్రీ నరోత్తమ్ కు అభినందన సభలో ఎవరెవరు ఏమేమి చేస్తుంటారో కోరడంతోపాటు. సమ్మెలను క్రమబద్ధం చేయాలని, కేంద్రప్రభుత్వం, ఏ మార్గాలని కోరుకున్నారు.

సభకు శ్రీ జి వెంకటరామిరెడ్డి అధ్యక్షత వహించారు.

వైద్యఉద్యోగుల డిమాండ్లను బలపరుస్తూ జిల్లా యస్ జి వోల నాయకులు శ్రీ ఆర్. వి. రామచంద్ర ప్రాథమికోపాధ్యాయ నాయకులు శ్రీ కె నాగముని, వికలాంగ ఉపాధ్యాయుల నాయకులు శ్రీ సి. కృష్ణమూర్తి కడప తరగతి ఉద్యోగుల నాయకులు శ్రీ లక్ష్మయ్య, సెమీకర్ ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షులు శ్రీ చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా గ్రేడ్ యూనియన్ కౌన్సిల్ కార్యదర్శి శ్రీ కె సుబ్బన్న, మాట్లాడారు. డాక్టర్ నరోత్తమ్‌లాంటి వైద్యులు అధికార నిరంకుశ వైఖరిని శ్రీ ఆర్. వి. రామచంద్ర అరికట్టారు.

నిరాహార దీక్ష

వైద్య ఉద్యోగుల సమస్య అధ్యక్షులు శ్రీ సి. తిమ్మారెడ్డి, ప్రాంతి యూనియన్ కోశాధికారి కె. ముత్యాలు శ్రీ రంగన్న జిల్లా అధ్యక్షులు శ్రీ కోటయ్యలు ఈ రోజు ఉదయం నుండి నిరాహార దీక్ష ప్రారంభించారు.

గుంటూరు

గుంటూరు, నవంబర్ 28

గుంటూరు మెడికల్ కళాశాలకు వద్ద, ప్రభుత్వ ఆస్పత్రి అసిస్టెంట్ సర్జన్ కార్యాలయం గేటువద్ద ప్రత్యేకశిబిరాలలో మొత్తం 11 మంది ఈరోజు ఉదయంనుండి నిరాహార దీక్ష ప్రారంభించారు.

హాస్పిటల్ గేటువద్ద ప్రారంభించిన నిరాహారదీక్షకు తక్షణ్లో, శ్రీయుతులు ఆర్ కుటుంబరావు (యూనియన్ ప్రాంతి సహాయ కార్యదర్శి) జి కోటి జి. వెంకటేశ్, ఎ. మాలకొండయ్య, కె. శాస్త్రి, పాల్గొన్నారు.

మెడికల్ ఆస్పత్రివద్ద నిరాహార దీక్ష ప్రతిజ్ఞ శ్రీ టి. వెంకటేశ్వరరావు (యూనియన్ ప్రాంతి కోశాధికారి) శ్రీ కోటేశ్వరరావు, కె. సాంబశివరావు, జ్ఞానయ్య, సంగీతరావు సాంబయ్యలు పాల్గొన్నారు.

నిరాహారదీక్షల ప్రారంభానికి ముందు గుంటూరు వద్దనున్నవారు సుమారు 800 మంది వైద్యోద్యోగులు యూనియన్ కార్యాలయం నుండి ఊరేగింపు ప్రదర్శన జరిపారు.

విశాఖ పట్నం

దీర్ఘకాలంగా అనిశ్చితంగా వున్న వైద్యఉద్యోగుల కోర్కెలను త్వరితంగా పరిష్కరించాలని వత్తిడి తెచ్చేందుకు రాష్ట్రవ్యాపితంగా జరుగుతున్న ఆందోళనలో భాగంగా విశాఖపట్నంలో కింగ్ జార్జి ఆస్పత్రికి ఎదుటగా ప్రభుత్వ వైద్యఉద్యోగుల యూనియన్ ప్రధాన కార్యదర్శి (కె. గురుమూర్తి నేటి ఉదయం 7 30 గంటలకు నిరాహారదీక్ష ప్రారంభించారు. ఈ నిరసన 3 రోజుల పాటు కొనసాగుతున్నది.

అంతకుముందు గురుమూర్తి పత్రికా మూలాంతర్యుతుడైన శ్రీ. పురుష ఉద్యోగుల నిరాహారదీక్షా జరపి కిరణికి తీసుకొని వచ్చారు.

ప్రముఖ ట్రేడ్ యూనియన్ నాయకులు శ్రీ. విజయకుమార్, ఆందోళన ప్రాముఖ్యతను వివరించారు. ప్రభుత్వ కార్మిక వర్గపక్ష నిరాహారాలను విరమించారు.

బీహారు శాసనసభ సమావేశం

(1 వ పేజీ తరువాయి)

తీసుకుని కాంగ్రెసుకు బానిసలుగా ఉండే పక్షాలు నిరసనగా ఇసుంగోసు గవర్నమెంటు తీరుపై దుష్ప్రచారం కమిటీ తీవ్రంగా నిరసిస్తుందని ఆ ప్రకటనలో పేర్కొనబడింది

కీబుతొమ్మ కనుంగోసు ఎదుర్కొంటాం; శ్రీ సిన్హా ప్రకటన

పాట్నా (బీహార్) నవంబర్ 27

బీహార్ ప్రజల ఐక్య సంఘటన ప్రభుత్వం పేరుక ఉన్నంతకాలం బెంగాల్లో సంభవించిన విషాద గాథ బీహార్‌లో జరగబోదని, ఇక్కడ ఒక బహిరంగసభలో ప్రసంగిస్తూ ముఖ్యమంత్రి శ్రీ మహామాయ ప్రసాద్ సిన్హా అన్నారు.

రాష్ట్రంలో ప్రజాస్వామ్య సంస్థానాలకై విపరీతమైన దాడి జరుగుతున్నదని రాష్ట్రం లోపలి నాయక వ్యతిరేక శక్తులున్నాయని అని బీహార్‌లో ప్రజలచేత ఏర్పడిన కాంగ్రెసేతర ప్రభుత్వాన్ని దేశ్రోహులని చూస్తున్నారు కాని ఇప్పటివరకు అది రక్షించబడుతూనే ఉంది

అంతేకాక రాష్ట్రంలో ఏర్పడిన కమిషన్ వరకంతో కూడా ప్రభుత్వం సహకరించి విషయం సాధించింది అని శ్రీ సిన్హా అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యతిరేకతను నిర్లక్ష్యంచేసి గవర్నర్లుగా కేంద్రంలోని యువనాయకులను నియమించగా, అధికారం ఎదుర్కొని అబద్ధాలుగా చేయబూనితే తమ సిద్ధంగా ఉన్నదని శ్రీ సిన్హా అన్నారు.

భారత ఎరువుల కార్పొరేషన్ ప్రాంతీయ ఆఫీసు

హైదరాబాద్‌లో ఏర్పాటు

హైదరాబాద్, నవంబర్ 27

హైదరాబాద్‌లో భారత్ ఎరువుల కార్పొరేషన్ ప్రాంతీయ కార్యాలయానికి కేంద్ర పెట్రోలియం, రసాయనాలశాఖ సహాయ మంత్రి కె. రఘురామయ్య నేడిక్కడ ప్రారంభోత్సవం చేశారు.

ఎరువుల ఎగుమతి తీసుకున్న వ్యక్తులు ఎరువుల అమ్మకాల విషయంలో రాష్ట్రాలు ప్రమేయాలు అవసరం యిస్తారని రైతులు కోరుకుంటారు. రాష్ట్ర యువజన దళాలు సహకారంతో ఎరువుల మంత్రి అన్నారు.

ఈ కార్యాలయం ప్రారంభోత్సవ సందర్భంలో కార్పొరేషన్ తాను నిర్వహించే పనులు ధరలు అమ్మకపు 20 యూనిట్లు తగ్గించిందని మంత్రి ప్రకటించారు

రసాయనాలశాఖ సహాయ మంత్రి శ్రీ కె. వి. రఘురామయ్య మాట్లాడుతూ ఈ సభలో మాట్లాడారు.

కొండ ప్రాంతాల్లో మిషనరీలపై ఆంక్షలు

రాజ్యసభలో ప్రధాని వెల్లడి

న్యూఢిల్లీ, నవంబర్ 28

నాగా, మిజోలాంటి కొండజాతుల ప్రాంతాలకు విదేశీ మిషనరీలు వెళ్ళకుండా ఆంక్షలు విధించాలని ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధీ నేడు రాజ్యసభలో వెల్లడించారు.

కొండజాతులవారు నివసిస్తున్న ప్రాంతాలలో ఇప్పటికీవున్న విదేశీ మిషనరీలను తగ్గించడానికి ఎటువంటి ప్రయత్నిస్తున్నదని నాటిస్థానే దేశపు మిషనరీలను ప్రోత్సహిస్తున్నదని అడిగి తెలియజేశారు

ఏడేళ్ల మిషనరీలు వస్తున్న దీర్ఘకాలిక ప్రాంత సరిగాని దానిని ఎదుర్కొనటానికి ప్రయత్నం తీసుకుంటున్న దర్శనం గురించి నేను రాజ్యసభలో సభ్యులు ప్రశ్నలవారంగా అడిగారు.

విదేశ మిషనరీల వ్యవహారాలను అతి కొద్దిమంది ఒకరంటే కనిపెట్టి వుంటున్నారని ఎవరైనా ఒక మిషను దేశ ద్రోహాన్ని కలుపుతున్నారని తెలియజేయడం జరిగింది వంటివి నేడు జరుగుతున్నదని శ్రీమతి ఇందిరా గాంధీ అన్నారు.

ఉఫాఖిత్‌తో జారింగ్ చర్చలు

పశ్చిమాసియా దేశాలకు వెళ్ళే సందర్భంగా

న్యూయార్క్, నవంబర్ 27

శత్రుదేశాలతోనూ పశ్చిమ ఎత్తిమాసియా దేశాలకు వెళ్ళే ఐ రాన ప్రతినిధి గుల్షాన్ జారింగ్ ఈరోజు న్యూయార్క్‌లో విలేకరులతో చర్చలు జరిపారు.

ఈ రోజు ఉదయం ఐ. రా. న. ప్రధాన కార్యదర్శి ఊథాంట్‌తో సుదీర్ఘ సంభాషణలు జరిపారు. ఆరబ్. ఇజ్రాయిల్ ప్రతినిధులతో కూడా ఆయన చర్చలు జరుపుతారు.

జారింగ్ మాస్కోలోని స్వీడన్‌రాయబారి, పశ్చిమాసియా సమస్యా పరిష్కారానికి మార్గాలు అన్వేషించేందుకు, శత్రు రాజ్యం కోరికపై ఈయన ఆ దేశాలకు వెళ్తున్నారు.

కబీర్‌కు అలీఘర్ యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ పదవి

కేంద్రంలో యోచన

న్యూఢిల్లీ, నవంబర్ 28

పశ్చిమ బెంగాల్‌లో విద్య సంబంధిత ప్రభుత్వానికి చిక్కు పెట్టిన శ్రీ హుమయూన్ కబీర్‌ను కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ, అలీఘర్ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ పదవి యివ్వజూపుతున్నట్లు తెలుస్తున్నది.

ఆ విశ్వవిద్యాలయం ప్రస్తుత వైస్‌ఛాన్సలర్ నవాబ్ అలీ యావర్‌జంగ్ అమిరిలో కాలం తీరి రాయబారిగా నియమింపబడ్డారు. ఆయన త్వరలో వెళ్ళిపోతున్నారు.

కాంగ్రెసు సభ్యులకు డా॥ సేన్ హామీ

ఇంగ్లీషు ప్రాధాన్యతపై

న్యూఢిల్లీ, నవంబర్ 25

ప్రస్తుతము పరీక్ష పెడ్డుతున్న భాషా సవరణ బిల్లులో ఇంగ్లీషు భాషను స్థిరపరచాలని, అది నిర్మాణం జరుగుతుంది. ఏమీ తరుగదే అవసరం లేదనీ కాంగ్రెస్ పార్లమెంటు సభ్యులకు డా॥ త్రిగుణసేన్ నేడు హామీ ఇచ్చారు.

ఆ బిల్లులో భారతీయ అన్ని భాషలకు అందరికీ సుస్థిరాధారం కలుగుటకు వలసిన చర్యలు కల్పించాలని డాక్టర్ సేన్ అన్నారు.

అన్ని భారత భాషలు అభివృద్ధి పొందే అవకాశాన్ని కల్పిస్తే అన్ని భాషలు రాష్ట్ర క్రమంగా అందుకు అభిమానం ఏర్పడుతుందని కేంద్ర విద్యామంత్రి శ్రీ సేన్ తెలియజేశారు.

హైదరాబాద్‌లో విద్యార్థి ప్రదర్శన

(1 వ పేజీ తరువాయి)

బస్‌కండక్టరు కుడికన్నుపై దెబ్బతగిలిందని తెలుపబడుతున్నది.

మెదక్

శంకరంపేటలో ఎల్బీక్ టాన్సాపారం, పేద కేంద్రాలు విద్యార్థులు రాళ్ళు విసిరి వరి తరగతి బహిష్కరించారు తెలుస్తుంది.

జహీరాబాద్

విద్యార్థి ప్రదర్శన జరిగింది విద్యార్థులు 3 వేల రూపాయల విలువచేసే ఎడుగు స్వాధీనం ఆస్తికి నష్టం కలిగించారని చెప్పబడుతున్నది.

పోలీసు దురాగతాలు

నేటి తెల్లవారు 10 గంటల ప్రాంతంలో హైదరాబాద్‌లో ఒక కేంద్రంలో కాపీ ప్రాంగణాన్ని కొంతమంది విద్యార్థులు పోలీసులు అడ్డుకోవడం జరిగింది. పోలీసులు పాశవికంగా విద్యార్థులను కొట్టారని తెలుస్తున్నది.

ఈ పట్టణ మూసి కొందరు విద్యార్థులు కాపీ ప్రాంగణాన్ని విద్యార్థులను ఆ కారణంగానయినా కొడుతున్నారు అనిగిరుపడుతు పోలీసులు అరిగిన విద్యార్థుల్ని కూడా కొట్టి అడ్డుకోవడం చేశారు.

కోయాడవిద్యార్థులపై పోలీసుల లాఠీచార్జి

16 మంది అరెస్టు; జామీనుల నిరాకరణ

కోదాడు, నవంబర్ 28

ట్యూషన్ ఫీజుల హెచ్చింపుకు నిరసనగా సమ్మెచేస్తున్న కోదాడు హైస్కూలు విద్యార్థులపై నిన్న పోలీసులు లాఠీచార్జి జరిపారు. అనేకమంది విద్యార్థులకు గాయాలుతగిలాయి.

ప్రశాంతంగా ఊరేగింపు జరుపుతున్న విద్యార్థులను చెదరగొట్టడానికి పోలీసులు ఈ విధ కృత్యానికి పాల్పడ్డారు.

గత రాత్రి ఇంట్లోనూ, గదులలోనూ పడుకున్నవారు 15 మంది విద్యార్థులను పోలీసులు అరెస్టుచేసి లాకప్‌లో పెట్టారు. ఈ సమయంలో రాంప్రసాద్ అనే మరొక విద్యార్థిని కూడా పోలీసులు నిర్బంధించారు. విద్యార్థులకు జామీన్ ఇవ్వడానికి తల్లిదండ్రులు నిరాకరించారు. ఈ విషయాన్ని విద్యార్థులు ఒక సంయుక్త ప్రకటనలో డిమాండు చేశారు.

అక్రమ వ్యాపారాలతోనూ, పదవీలోభతోనూ, తమను ఎన్నుకున్న ప్రజల బాధలను విస్మరించి, గిల్, లతని అనుకరణల బిక్కనంపులకు ద్రోహం చేశారని వారు విమర్శించారు.

పౌరక్షిక ప్రాతిపత్యం

న్యూఢిల్లీ, నవంబర్ 28

ప్రభుత్వం నూతన పంతదార విధానం గురించి సభ్యులు ప్రశ్నలకు కేంద్ర ఆహార మంత్రి శ్రీ జగజీవన్ రామ్ ఏవో జవాబులు చెప్తుండగా "పాక్షికంగా కంట్రోళ్ళరద్దు" "పాక్షిక ప్రాతిపత్యం" లాగా వుంటుందని శ్రీ తెన్నేటి విశ్వనాథం వ్యాఖ్యానించారు. సభ్యుని వ్యంగ్యార్థక విమర్శకు సరియైన జవాబు చెప్పలేని ఆహారమంత్రి "నా సాటి మిత్రుడు అనుభవంతో ఈ విషయాన్ని చెబుతున్నారని" అన్నాడు.

రాజధానిలో నిరసనసభ

హైదరాబాదు నవంబరు 28

బెంగాల్- హర్యానాలో ప్రజాస్వామ్యం పీక నులిమిన కేంద్ర ప్రభుత్వ దుష్టదర్శకు అసమ్మతిగా నవంబరు 29వ తేదీన సాయంత్రం 6 గంటలకు సుల్తాన్ బజార్ క్లాక్ టవర్ వద్ద అఖిలపక్ష నిరసనసభ జరుగుతుందని, నగర కమ్యూనిస్టు సమితి సహాయకార్యదర్శి శ్రీ కె. యల్. మహేంద్ర ఈరోజు తెలిపారు

హర్యానాలో పోలీసు కమిషనర్ నియోజకులను అరెస్టు చేసుకోవడం, నక్సలైట్ నక్సలైట్ పోలీసు అరెస్టులు అమలుపరిచి యివ్వకపోయినా 21 వ తేదీన నిరసన ప్రదర్శన జరిగితీరుతుందని ఆయన ప్రకటించారు.

ఈ కార్యక్రమాన్ని కమ్యూనిస్టుపార్టీ, యస్.యస్.పి మజ్లిస్, మార్క్సిస్టుపార్టీలు, ఎ. ఎ. టి. యు సి హెచ్. యస్. యస్. హెచ్. యమ్. ఎ. సమిష్టిగా నిర్వహిస్తాయి.

గిల్ ప్రభుత్వాన్ని రద్దుచేయాలి

4 హరియానా ప్రతిపక్ష పార్టీల ప్రతినిధుల డిమాండ్

జలంధర్, నవంబరు 28

ఐక్య సంఘటనకు ద్రోహంచేసి ఇయు ఉన్న వచ్చిన అల్బన్ సింగ్ గిల్ మంత్రివర్గాన్ని వెంటనే రద్దుచేసి, మధ్యంతర ఎన్నికలు జరపాలని 4 హర్యానా ప్రతిపక్షం ప్రతినిధులు నిన్న ఒక సంయుక్త ప్రకటనలో డిమాండు చేశారు.

అధికార వ్యామోహంతోనూ, పదవీలోభతోనూ, తమను ఎన్నుకున్న ప్రజల వాంఛలను విస్మరించి, గిల్, లతని అనుకరణల బిక్కనంపులకు ద్రోహం చేశారని వారు విమర్శించారు.

ఇంగ్లీషు గ్రంథాల ప్రదర్శన

శ్రీ రామ మోహన గ్రంథాలయంలో

విజయవాడ, నవంబరు 27

నలుగు విషయాలపై సుమారు ఇంగ్లీషు పుస్తకాలను చూడ దరలకు అమ్మేయబడుతున్నవి ఇంగ్లీషు లాంగ్వేజ్ బుక్ సొసైటీ వారు నేడిక్కడ రామ మోహన గ్రంథాలయంలో ఏర్పరచిన ప్రదర్శనకు ఆంధ్రజ్యోతి సంపాదకులు శ్రీ వార్ల వెంకటేశ్వరరావు ప్రారంభోత్సవం చేశారు.

ఈ సొసైటీవారు ప్రచురించిన పాఠ్య గ్రంథాలు 350 కు పైగా ప్రదర్శించబడినవి. ఈ ప్రదర్శనను గ్రంథాలయ పాలకవర్గం, బ్రిటిష్ సమాచారమండలి సంయుక్తంగా ఏర్పాటు చేశారు.

ఈ సందర్భంగా జరిగిన సభకు యస్. జి. ఆర్. అండ్ సి. వి. ఆర్. ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ ఎ. సత్యనారాయణ అధ్యక్షత వహించారు.

తిరుపతి ఓరియంటల్ కళాశాల విద్యార్థుల నిరవధిక సమ్మె

తిరుపతి, నవంబరు 28

తిరుపతి శ్రీవెంకటేశ్వర కళాశాల విద్యార్థులు, తమకు నెట్టబడిన పరీక్షలు ప్రవేశపెట్టాలని, పొడిగింపులు, ప్రోలోనూ హర్యాంగాలను తగ్గించాలని కోరుతూ తమ సమ్మె ప్రారంభించారు. కళాశాలలో చదువుకుంటున్న వెయ్యిమంది విద్యార్థులు సమ్మెలో పూర్తిగా పాల్గొంటున్నారు.

మొత్తం పద్నాలుగు సబ్జెక్టులు గ్రూపులుగా విభజించి, పరీక్షలు నిర్వహించాలని, డిప్లొమా పట్టభద్రులకు, కాన్వకేషన్ జరిపి, అందుకోళ్లు ఇవ్వాలని కూడా వీరు కోరుతున్నారు.

మొత్తం విద్యార్థులందరూ ఈ పురాతన చదువులలోని ప్రధాన విధులుగుండా తమ కోర్కెల గురించి విన్నవిస్తూ ఊరేగింపు జరిపి విశ్వవిద్యాలయ అధికారులకు అందజేశారు.

వైస్ ఛాన్సలర్ లేనందున రిజిస్ట్రారుకు తమ కోర్కెల గురించి ఒక వినతిపత్రం సమర్పించారు. అయన ఏదైనప్పుడు సామీ ఇవ్వనందున, విద్యార్థులు సమ్మె కొనసాగించాలని నిర్ణయించారు.

రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయ విద్యార్థుల విజయం

వ్రాతపూర్వకంగా తమ కోర్కెలను సాధించిన వైనం

పామర్రు, నవంబరు 28

13 రోజులుగా సాగుతున్న ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయ విద్యార్థుల తమ కోర్కెలను వ్రాతపూర్వకమైన హామీలు పొందినందువలన నేడు సమ్మెను విరమిస్తూ తరగతులకు హాజరైనారు.

మొదటి సంవత్సరపు వ్యవసాయ విద్యార్థులను తన్ని మిగిలిన విద్యార్థులను ఆగ్రికల్చరల్ డిగ్రీలను వారే పోందినారని, ఇకముందు బి. యస్సు అగ్రికల్చరల్ డిగ్రీ పుచ్చుకునే తమ కళాశాలల్లో అన్యాయపు పద్ధతులు కల్పించామని డాక్టర్ సేన్ అన్నారు.

అన్ని రకాల పాఠము అభివృద్ధి పొందే అవకాశాన్ని కల్పిస్తే అన్ని భాషలు రాష్ట్ర క్రమంగా అందుకు అభిమానం ఏర్పడుతుందని కేంద్ర విద్యామంత్రి శ్రీ సేన్ తెలియజేశారు.

క్రొత్త రైల్వే మార్గాలను నిర్మించాలి

ఆంధ్ర రైల్వే ప్రయాణీకుల సంఘం విజ్ఞప్తి

విజయవాడ, నవంబరు 28

విజయవాడ,మచిలీపట్నం రైల్వే మార్గం లాభదాయకంగా లేదనే కారణంతో ఆ మార్గంలో రైల్వే రాకపోకలను నిలుపివేయడానికి వచ్చిన ప్రతిపాదనను నిరసించుకోవలసిందిగా ఆంధ్ర రైల్వే ప్రయాణీకుల సమావేశం ఇటీవల ఇక్కడ తీర్మానించింది.

విజయవాడ నుంచి మచిలీపట్నానికి ఉన్న దూరం 55 మైళ్ళు బస్సు టికెట్ రైలు ప్రయాణం 4 గంటలు పడుతున్నదని అందుచే ఎక్కువమంది బస్సులో ప్రయాణిస్తున్నారని ఆ తీర్మానంలో పేర్కొన్నారు.

విజయవాడ నుంచి మచిలీపట్నానికి ప్రయాణపు వ్యవధిని తగ్గించినట్లయితే ప్రయాణం సులభమౌతుందని ఆ తీర్మానంలో తెలిపారు.

ఇప్పటికే రైల్వేఛార్జీలు పెరిగినందువలన ఇంకా ఛార్జీలు పెంచాలని రైల్వే మంత్రిత్వశాఖ తీసుకున్నట్లయితే ప్రతిపాదనను విరమించుకోవాలని ఈ సమావేశం కోరింది.

కొత్త రైల్వే మండలం ఏర్పడినప్పటి నుండి ఆంధ్రప్రదేశ్ కొత్త రైల్వే మార్గాలు నిర్మాణం చేయాలని ప్రజానీకం అనుకుంటే, కొత్త తీర్మానాలు జరిగింది. స్వాతంత్ర్య సమాధాన అనంతరం అనేక రాష్ట్రాలలో నూతన రైల్వే మార్గాల నిర్మాణం జరిగాయి. ఈ విషయాన్ని కేంద్ర ప్రభుత్వం గమనంలోకి తీసుకొని ఆంధ్రప్రదేశ్‌లో కొత్త రైల్వే మార్గాల నిర్మాణానికి పూనుకోవాలని మరొక తీర్మానంలో ఈ సమావేశం కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది.

ఏలూరు - గుడివాడ, నెల్లూరు కనిగిరి కాకినాడ-కోటిపల్లి, మచిలీపట్నం - రేపల్లె (పమూపురిగుడ్డ) మధ్య రైల్వే మార్గాలను నిర్మించాలని, ప్రధాన రైల్వే మార్గాన్ని కాకినాడగుండా మళ్ళించాలని ఆ సమావేశం కోరింది.

విజయవాడ - మచిలీపట్నం రైల్వే మార్గంలో తగిలిన దక్షిణ తీరు పోలీసుల్లో ఇచ్చిన ఎడ్డెపల్లి ప్రదేశ పెట్టాలని ఆ సమావేశం రైల్వే అధికారులను ఎత్తి చేసింది.

హైదరాబాద్ - విజయవాడ పాసింజరు రైలును నడ్పవలసిన వరకు పొడిగించవలసిందిగా ఈ సమావేశం మరొక తీర్మానం చేసింది.

ఆంధ్రప్రదేశ్ రైల్వే ప్రయాణీకుల సమావేశాన్ని త్వరలో విజయవాడలో జరపాలని మరొక తీర్మానంచేశారు. (పి. వి.)

విశాఖ స్టీల్ కార్మిక యూనియన్

హైదరాబాద్, నవంబరు 27

ట్రేడ్ యూనియన్ రక్షణ సహకారం విశాఖ ఆంధ్ర స్టీల్ కార్పొరేషన్ వర్కర్స్ యూనియన్ నేడు రిజిస్టరు అయినట్లు ప్రకటించారు

దీనికి వార్షికమైంటు సభ్యులు శ్రీ యం. వి. భరద్వాజ అధ్యక్షులుగానూ, శ్రీ దుర్గాప్రసాదు ప్రధాన కార్యదర్శి

విశాలాంధ్ర

తీవ్రతరమవుతున్న పరిస్థితి

రెవెన్యూబోర్డు సభ్యుడు శ్రీ విరలంపు స్థానిక శాసన సభ్యులు గుంటూరుజిల్లాలోని అనావృష్టి ప్రాంతాలలో పర్యటన జరిపిన ఫలితంగా అక్కడి వాస్తవపరిస్థితులు యిప్పుడు మరింత స్పష్టంగా తెలుస్తున్నాయి. ఈ ఒక్కజిల్లాలోనే సుమారు పదిలక్షల ఎకరాలలో పంటలు లేకుండాపోయాయంటే అనావృష్టి పరిస్థితులు ఎంతతీవ్రంగా ఉన్నవో అర్థంచేసుకోవచ్చు పొగాకు మిర్చిమున్నగు వ్యాపారపంటల వలననే దాదాపు రు. 20 కోట్ల రూపాయలవరకు నష్టం ఉండవచ్చునని తెలుస్తూంది కాగా మొత్తం ఆహారధాన్యాల పంటవల్ల కలిగిన నష్టం ఎంత పెద్ద యెత్తున ఉంటుందో వూహించడమే కష్టంగా ఉంది

పంటలకు ప్రసిద్ధి కెక్కిన గుంటూరు జిల్లాలోనే క్షామ పరిస్థితి ఇంత తీవ్రంగా ఉంటే ఇక, నీటి వసరులు పంటల విషయంలో వెనుకబడిఉన్న రాయలసీమ, శ్రీకాకుళం విశాఖ జిల్లాలలోను. నెల్లూరు ఖమ్మం, నల్లగొండ, వరంగల్ మొదలైన జిల్లాల్లోను పరిస్థితి ఎంత తీవ్రంగా ఉంటుందో వేరుగా చెప్పనవసరం లేదు

ఉభయ గోదావరిజిల్లాలోని మెట్ట ప్రాంతాలు కూడా ఈసారి వర్షాభావం వలన ఈ కరువు ప్రాంతాలకు జత కూడినాయి

గత నెల రోజులు పైగా అనావృష్టి పరిస్థితుల గురించి పత్రికలు, ప్రజా ప్రతినిధులు మొరలెత్తుతున్నా ప్రభుత్వం ఎంత మాత్రం కదలకుండా కూచుంది

పన్నాలకు, ప్రారంభోత్సవాలకు నిరంతరం పరుగులెత్తే మంత్రులు ఇన్నాళ్లుగా అనావృష్టి ప్రాంతాలలో పర్యటించిన పాపాన పోలేదు మంత్రులకి ఇంత శ్రద్ధ ఉంటే జిల్లా ఉద్యోగులకు ఎంత శ్రద్ధ ఉంటుందో చెప్పనక్కరలేదు ఆదిగో! అంటే ఆరు నెలలు చేసే ప్రభుత్వ యంత్రాంగంలో పనులుఎంత శీఘ్రగతిని జరుగుతాయో ప్రజలకు అనుభవైక వేద్యమే

అప్పుడు ఒక రెవెన్యూబోర్డు సభ్యుడు స్వయంగా గుంటూరు జిల్లాలో పర్యటించడం వలన జిల్లా అధికారుల నివేదికల తతంగం అక్కరలేకుండానే వాస్తవ పరిస్థితులు ఏ విధంగా ఉన్నవో సమాచారం రాష్ట్ర స్థాయిలో ప్రభుత్వ ప్రతినిధులు తెలుసుకోడానికి వీలైంది. ఆదరణీయమైన అనేక కార్యక్రమాలను ప్రజా ప్రతినిధులనుండి తెలుసుకో వీలైంది.

పంటలు సంగతి అటుంచి పశువులకు ప్రజలకు మంచినీటి కొరత నివారణకై అనేకసూచనలను గుంటూరుజిల్లా ప్రజలు చేశారు. మక్కెనవారిపాలెం వరకు తవ్విన నాగార్జునసాగర్ కాలువను కొణిదినరసాజుపాలెం వరకు 2 మైళ్ల మేర తవ్వించి పరచూరు వాగులోకి నాగార్జునసాగర్ నీరువదిలితే 30 గ్రామాల ప్రజలకు నీటికొరత తీరుతుంది లేక నల్లమడ వాగునీటిని తాతపూడి వాగువద్ద కలిపినా ఇట్టి ప్రయోజనం కల్గుతుంది. వెంటనే గుంటూరు ఛానల్ పథకాన్ని ప్రారంభించి దగుపాడువరకు పొడిగిస్తే 60 గ్రామాలకు మంచినీరు లభించుతుంది వివిధ ప్రాంతాలలోని వారు ఇట్టివే ఇంకా అనేక సూచనలు చేశారు ఈ సూచనలను అమలు జేయడానికి వెంటనే తగు నిర్ణయాలుచేయాలి

రాష్ట్రంలోని మిగిలిన క్షామప్రాంతాలలో నైతం ఎట్టి కాలహరణం లేకుండా ఉన్నతస్థాయిలో ప్రభుత్వ ప్రతినిధులు మంత్రులు పర్యటనలు జరిపి వాస్తవ పరిస్థితులను ప్రజాప్రతినిధుల సూచనలను పరిశీలించాలి (విశాఖజిల్లాలో రెవెన్యూమంత్రి పర్యటించనున్నట్లు ఇప్పుడే వార్త వింటున్నాం)

ప్రభుత్వం మీనమేషాలు లెక్కలెడుతూ, పరిస్థితులు ఇంకా విషమించేవరకు తాత్సారంచేయక తక్షణమే కదలి కరువునివారణ దర్యలు ప్రారంభించుతుందని ఆశిస్తున్నాం. అధికార అనధికార ప్రతి నిధులతో ఎక్కడి కక్కడ కరువునివారణసంఘాలను ఏర్పరచి ప్రజా సహకారంతో ఈ క్లిష్టపరిస్థితులను ఎదుర్కొనవలసి ఉంటుందని భావిస్తున్నాం

దమనకాండ ఆపి, విద్యార్థుల కోర్కె లంగీకరించండి!

చేసిని నిరయం అనాలోచితం. ఆటుపిమ్మటదానిని సవరించుకోకుండా పట్టపట్టి కూచోవడం అవివేకం కాగా ఇందుకు పశుబల ప్రయోగానికి దిగడమే జరిగితే అది నూటికి నూరు పాళ్ళు దారుణమైన అపరాధంవినా వేరుకాదు

తెలంగాణా హైస్కూళ్ళ ఫీజులను ఒక్కసారి ఆరు ఏడు రెట్లు పెంచి, అందుపై విద్యార్థులు సమ్మె ప్రారంభించిన దాదాపు రెండు నెలలకు ఒక కన్నీటి తుడుపు గాయితీచేసి నేడు వారిని తీవ్ర నిర్బంధకాండద్వారా రెచ్చగొటి అణచివేయడానికి పూనుకున్న ఆంధ్ర ప్రభుత్వం చర్యను అంతకంటే మరేమని పిలవాలి?

ఒకవైపున యిరుగుపొరుగు రాష్ట్రాలు వెకండరీ స్థాయివరకు ఉచిత విద్యావకాశాలు కల్పించుతూంటే, శతాబ్దకాలం విద్యా, విజ్ఞానాలో వెనుకబడిన తెలంగాణాపై ఈవిధంగా ఇంత హెచ్చుఫీజులు రుద్దడంకంటే విపరీత చర్య మరొకటి ఉండదు

రెట్టింపు, రెండురెట్లు కాక, ఏడురెట్లు పెంచిన ఫీజులలో పగం తగించుతున్నటు ఆంధ్ర ముఖ్యమంత్రి చేసిన ప్రకటన సైతం ఈనాటి ఆర్థికపరిస్థితులలో విద్యార్థులకు ఒనగూర్చే తగింపు పెద్దగా ఏమీలేదు. ముఖ్యమంత్రి చేసిన తగ్గింపు తెలంగాణా జిల్లాల్లో 15 శాతం నుండి 20 శాతం కూడా ఉండదని అందుచేత పెంచినభారంలో ముప్పాతిక మూడువంతులు తదేవిధంగా ఉంటుందని విద్యార్థినాయకులు ప్రకటనలను బట్టి స్పష్టమవుతూంది ఈ కారణంవలననే విద్యార్థులు తమ సమ్మెను కొనసాగించుతున్నారు.

గనుక ప్రభుత్వం ఈవిషయమై పునరాలోచించాలి. పోలీసు నిషేదాజ్ఞలు నిర్బంధకాండ ద్వారా విద్యార్థులను రెచ్చగొట్టే విధానానికి వెంటనే స్వస్తిచెప్పాలి అదే ప్రభుత్వ తక్షణ బాధ్యత.

ఉపాధ్యాయ ఉద్యమానికి చిచ్చు పెడుతున్నది పిడివాదులే!

ఉపాధ్యాయ ఉద్యమాన్ని విచ్ఛిన్నం చేస్తున్న దెవరూ అనే ప్రశ్నార్థక శీర్షికలో నవంబరు ఆరవ తేదీ జనశక్తి పత్రికాముఖాన ఒక ఎకటన వెలువడింది ఆంధ్ర పదోన్ ప్రాథమికోపాధ్యాయ సంఘ నాయకులలో ఒకరైన శ్రీ ఎం. నరసింహస్వామి దాని ప్రకటనకర్త.

పశ్చిమ గోదావరిజిల్లా ప్రాథమికోపాధ్యాయ సంఘ నాయకులు కార్యదర్శి శ్రీ దంగుబూరి సత్యనారాయణరాజు జనశక్తి మినహా ఇతర దినపత్రికలలో కొన్ని ఎకటనలు లిస్తున్నారని, అయితే తన పేరుతో ప్రకటించుకునే ధైర్యం వారికి లేదనీ నరసింహస్వామి వాదన

పైగా అబద్ధాలు వ్రాసి ఉపాధ్యాయులముందు తలెత్తుక తిరిగే యోగ్యత ఉండదు గనుక దొడ్డిదారి పట్టవలసి వచ్చిందట

ఒక్కప్రక్క అక్టోబరు నెల 16 వ తేదీ ఆంధ్ర పత్రికలో వెలువడిన ప్రకటన సత్యనారాయణరాజు పేరుతోనే కనబడుతుంటే మరోప్రక్క లేని చెప్పలానికి ధైర్యం చేస్తున్నాడీ నరసింహస్వామి తన రాజకీయ సూచనలు బోధించిన పిడివాద తిమిరాంధ్ర ప్రభావానికి లోనై, తమకు యదార్థాన్ని మరుగు పరుస్తున్నారు

గత రెండు మూడు సంవత్సరాలుగా పశ్చిమ గోదావరిజిల్లా సంఘం ని ఉపాధ్యాయులలో పిడివాద రాజకీయాలు ప్రవేశపెట్టడానికి తమ ఉద్యోగ ప్రాధాన్యంలోకి జిల్లా సంఘాన్ని రాజకీయాలకు వాడ సంఘ నాయకులలో నాలు జిల్లా సంఘ అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్న తువ్వత్తిన పిచ్చిన్నతర్కాల ద్వారా (పరింతులూరి సత్యనారాయణరాజు గారు నిజాలు పలికిన్నమాట యదార్థమే

47 ఆర్. టి. సి. బస్సులు దెబ్బ తిన్నాయని. అందులో 32 బాగా నష్టపోయాయని. తదితరుల ఆర్. టి. సి. సిబ్బంది 10 మంది ప్రమాదకరంగా గాయపడ్డారని రోడ్డు ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ వర్గాలు తెలిపాయి.

వివిధ మార్గాలపై గూడ రాళ్ళు వేశారని చెప్పబడుతున్నది.

సికింద్రాబాద్‌తో ఒక మిలిటరీ కేంద్రంతో సహా అనేక వాహనాలు దెబ్బతిన్నాయి.

దీనివలనికి సమ్మె ఆందోళన ఉధృతమౌతున్న కారణంగా పోలీసు బలగాలు అధిక సంఖ్యలో తరలింపబడుతున్నాయి.

వరంగల్, ఖమ్మం జిల్లాలో ప్రశాంతంగా సమ్మె కొనసాగుతున్నట్లు వార్తలు అందాయి.

కరీంనగర్

నుంతిని జిల్లాపరిషత్ హైస్కూలు విద్యార్థులు ప్రదర్శన జరిపారు. ప్రదర్శకులపై పోలీసులు లాఠీచార్జి జరిపారు. విద్యార్థులు ఆర్. టి. సి. బస్సులపైని. వీధి దీపాలమీద రాళ్ళు దుమ్మారని చెప్పబడుతున్నది.

సిరిసిల్ల తాలూకాలోని ఎల్లారెడ్డి పేటలో సమ్మె చేస్తున్న విద్యార్థులు ఆర్.టి.సి బస్సుల అద్దాలను పగులగొట్టారని. పైన్నుంచి తొలగించారని చెప్పబడుతున్నది.

మాదగిరిగుట్ట

ఇక్కడ 5 గురు విద్యార్థుల్ని పోలీసులు అరెస్టు చేశారు.

ఆర్. టి. సి. బస్సుపై రాళ్ళు పడిరారని

(మిగతా 2 వ పేజీలో)

5 గురు ఉస్మానియా వైద్యవిద్యార్థుల అరెస్టు

హైదరాబాద్, నవంబరు 27

పరీక్షకు హాజరయ్యే 11 మంది వైద్య విద్యార్థినులను మోహన్ చేసినందుకు అయిదుగురు వైద్య విద్యార్థులను నేడు ఉస్మానియా మెడికల్ కాలేజీలో పోలీసులు అరెస్టుచేశారు. ఈవార్త తెలియగానే మూడవ సంవత్సరపు వైద్య విద్యార్థులంతా తరగతుల నుంచి బయటికి వచ్చేశారు.

పరీక్షలు లేని వైద్య విద్యార్థులకు ఈనెల 30 వ తేదీ వరకు కళాశాల ప్రిన్సిపాల్ సెలవు ప్రకటించారు.

కరువు నివారణకు ప్రభుత్వ నిర్లక్ష్యం

సాలూరులో ఐక్య కార్యాచరణ ఆందోళన

సాలూరు, నవంబరు 27

శ్రీకాకుళంజిల్లా సాలూరు తాలూకా కమ్యూనిస్టు, కాంగ్రెస్, స్వతంత్ర తదితర ట్రేడ్ యూనియన్ సంస్థలన్నీ తాలూకాలో కరువు నివారణపై రాష్ట్ర ప్రభుత్వం వహిస్తున్న నిర్లక్ష్య వైఖరికి నిరసనగా ఐక్య కార్యాచరణకు పూనుకున్నాయి.

వర్షాభావంవల్ల తాలూకాలో ఎండలన్నీ పూర్తిగా దెబ్బతిన్నాయి. ప్రభుత్వం ఈ ప్రాంతంలో ఆహార పరిస్థితిని మెరుగు పరచేందుకు ఏ మాత్రం శ్రద్ధవహించనందువల్ల తాలూకా ఆఫీసు ముందు ఐక్యకార్యాచరణ నాయకులు నిరాహారదీక్ష వహించారు.

ఈనెల 30 వ తేదీనతాలూకాలో బంద్‌కు ఈరోజు పిలుపునిచ్చారు.

చోడవరంలో ఒక నెలనుంచీ నియంత్రణపరచా పూర్తిగా లేకపోవడంవల్ల నియంత్రిత ధరకిలో ఒక్కంటికి రు. 1.75 వరకు పెరిగింది.

కరువు ఉధృతంగా వున్న ఈ సంవత్సరమే అదనపుధరకు పన్నులు వసూలు చేస్తున్నారు. గత రెండు సంవత్సరాలుగా మినహాయింపునిస్తున్న పన్నులను ఈ సంవత్సరమే వసూలుకు పూనుకొనుట చాలా వాదనగా వుంది.

నిరాహార దీక్షకు పూనుకొన్న నాయకులను తహసీల్దార్ అపీసు ఆవరణ నుండి తహసిల్దార్ తన నివాసంలో సామరస్య పూర్వకంగా బయటికి పంపారు. తహసిల్దార్ ఆవరణ అంతా పోలీసులతో నిండియుండి,

సోంపేటలో నిరాహారదీక్ష

స్వతంత్ర పార్టీచే

సోంపేట, నవంబరు 27

శ్రీకాకుళం జిల్లాలో, సుందరా సమితి ఉపాధ్యక్షులు శ్రీ వి. రామమూర్తి, దామన సర్పంచ్ శ్రీకాసురాజాతాలూకా స్వతంత్రపార్టీ నాయకులు శ్రీదందని ఎదుర్కోలోపభూయిష్ట పరిపాలనకు నిరసనగా ఈ నెల 27వ తేదీ నుండి ఇక్కడి తాలూకా ఆఫీసు ముందు నిరాహార దీక్ష సాగిస్తున్నారు.

శ్రీకాకుళంజిల్లాను కరువు ప్రాంతంగా ప్రకటించాలనీ, పాత బకాయిలు తెరవాలనీ, ఇంకా న్యాయ సమ్మతమైన ఏడు కోర్కెలను ప్రభుత్వానికి ఎన్నిసార్లు తెలియజేసినా ఎట్టిచర్యలూ తీసుకోకుండా వున్నందున ఈ నిరాహారదీక్ష సాగిస్తున్నారు.

సోవియట్ తరహా చైనా ప్రజల స్నేహవాంఛ

మాస్కో, నవంబరు 27

సోవియట్ యూనియన్‌తో స్నేహాన్ని కాంక్షిస్తూ సోవియట్ కమ్యూనిస్టుపార్టీకి చైనా నుంచి అనేక మంది కమ్యూనిస్టులు లేఖలు వ్రాస్తున్నారనీ, సోవియట్ 50 వ విప్లవ వార్షికోత్సవాల సందర్భంలో అటువంటి లేఖలు అనేకం మాస్కో చేరాయని సోవియట్ కమ్యూనిస్టుపార్టీ పత్రిక ప్రావ్దా పేర్కొంది.

మావోయిజం ఎన్ని కబుర్లిచ్చినా, సోవియట్‌పట్ల చైనా ప్రజలకున్న స్నేహభావాన్ని తుడిచివేయలేదని తెలిపింది.

'సోవియట్ వీరప్రజానికానికి హృదయపూర్వక అభినందనలు అందజేస్తూ ముందు ముందు మన ప్రజలను కాంక్షిస్తూ' ఈ లేఖలు వస్తున్నాయి.

చైనాలోని ఏ ప్రాంతాలనుంచి ఈ లేఖలు వచ్చాయి కూడా ప్రావ్దా ప్రకటించింది.

ఏడెన్ నుండి బిటిష్ సైన్యాల ఉపసంహరణ

ఖుఫవాలానికి పూర్తి

లండన్, నవంబర్ 27

ఐదవరోజు అర్ధరాత్రితర్వాత ఏడెన్ నుంచి బ్రిటిష్ సైన్యాల ఉపసంహరణ పూర్తవుతుందని, రక్షణ మంత్రి ఈరోజు పార్లమెంటులో చెప్పారు.

గురువారం దక్షిణ అరేబియాకు స్వాతంత్ర్యం లభిస్తుంది.

వచ్చే ఏడాది రక్షణ వ్యయంలో 10 కోట్ల పౌండ్ల మేరకు పెట్టే కోత గురించి మాట్లాడుతూ రక్షణమంత్రి హేలే ఈ విషయాన్ని చెప్పారు.

మిజో ప్రాంతంలో సైనికచట్టం అమలు జరిపే ఆలోచన లేదు

షిల్లాంగ్, నవంబరు 28

అస్సాంలోని మిజో జిల్లాలో పౌరవరిపాలనను రద్దుచేసి, సైనికపరిపాలన విధించే ప్రతిపాదన ఏదీ లేదని, అస్సాం ప్రభుత్వ ప్రతినిధి నేడిక్కడ చెప్పారు.

మిజో కొండజిల్లాలో సైనికదళాన్ని అమలుజరుపవలసివస్తున్నట్లు కొన్ని పత్రికలలో వచ్చినవార్త 'నిరాధారం' అసత్యం, దుష్ప్రచారితో రాయబడినట్టిన్నప్రభుత్వ ప్రతినిధి వ్యాఖ్యానించారు.

మిజో కొండజిల్లాలో మామూలు పౌరపరిపాలన మరింతఎక్కువగా చేయబడుతున్నదనీ ఆయనఅన్నారు.

చక్కెర కంట్రోలు పూర్తి రద్దు

అనివార్యమని లోక్‌సభలో జగజీవన్‌రామ్

న్యూఢిల్లీ నవంబరు 28

చక్కెరపై కంట్రోలును పూర్తిగా ఎత్తివేయడం అనివార్యమని కాదనీ అది సాధ్యం కూడా కాదనీ నేడు లోక్‌సభలో ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీమతి సుచేత కృపలానీ ప్రశ్నకు సమాధానమిస్తూ కేంద్ర ఆహారమంత్రి శ్రీ జగజీవన్‌రామ్ తెలిపారు.

ఈ కొత్త విధానం అమలు పరచడం మూలంగా పల్లెప్రాంతాలలో చక్కెర పరా రావధాన్యంటేందని వెలువుపనమ్యులు ఎదురించారు.

60 శాతం చక్కెరను కంట్రోలులోను 40 శాతం బహిరంగ మార్కెట్‌లోను అమ్ముటానికి ప్రభుత్వం అనుమతించిందని మంత్రి తెలిపారు.

బెల్లం కండసారల పోటీమూలంగా చక్కెర ఉత్పత్తి ఈ ఏడు 15 లక్షల టన్నుల మేరకు తగ్గారి పోవచ్చునని సేట్ మంత్రి శ్రీ సింధే ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. చక్కెర ఉత్పత్తిని అభివృద్ధి పరచే నిమిత్తం ఈ చర్య తీసుకోబడుతోందన్నారు.

ప్రేమికులనుశిక్షించాలి!

షాంఘై పత్రిక వింతధోరణి:

మావో సిద్ధాంతం వెర్రితలలకు మరో మచ్చుతునక

మాస్కో, నవంబరు 28

యువతీ యువకుల మధ్య ప్రేమ వైఫల్యం మావో విప్లవ భావాలకు దారితీస్తుందని చైనా కమ్యూనిస్టుపార్టీ నాయకత్వం భావించినట్లు కన్పిస్తున్నదని అని సోవియట్ ప్రభుత్వ పత్రిక ఇజ్వెస్తియా. యిటీవల 'వెన్‌హువాజిల్' అనే షాంఘై పత్రికలో వెలువడిన ఒక వార్తపై వ్యాఖ్యానించింది.

షాంఘైలోని ఒక ఫ్యాక్టరీలో పని చేస్తున్న 231 మంది పనివారిలో 40 మంది ప్రేమలో పడినవారుగానో, లేదా ఎవరో ఒకరితో ఉన్నవారుగానో వున్నారు. ఇది అసాధారణమైన స్థితి అని ఆ షాంఘై పత్రిక రాసింది. ఈ ప్రేమికులను ఎత్తమైన బూర్జువాలనీ, ద్రోహులనీ నిందించింది. వారు మావో భావనలకు ఎగ్గేలు ప్రమాదం కల్పిస్తున్నారన్నది.

లీ షావ్ చీ ప్రచారం చేసిన రివిజనిస్టు సిద్ధాంతాల ఫలితంగానే యీ ప్రేమ అన్నవి ప్రబలిందని ఆ పత్రిక వ్యాఖ్యానించింది.

ప్రేమికులను కఠినంగా శిక్షించాలి. వ్యక్తిగత ప్రేమ అనందద్రం. అదుపాజ్ఞ అడుగుజాడ సూచిస్తుంది మావో ప్రేమ ఒక్కటే సహజమైంది అని ఆ పత్రిక ప్రబోధించింది.

డాలర్ విలువ తగ్గింపు

డిగోల్ డిమాండ్

పారిస్, నవంబరు 28

అమెరికా డాలరు విలువను కూడా తగ్గించాలని ఫ్రాన్స్ అధ్యక్షులు డిగోల్ ఈరోజు పరోక్షంగా డిమాండ్ చేశారు.

అమెరికా డాలరు విలువను తగ్గిస్తుందనీ, అదుపరితం యూరప్‌ను ఎగుమతి అయ్యిందని ఆయన వ్యక్తంచేశారు.

పశ్చిమ యూరప్‌లో గత కొంత సంవత్సరాలుగా అమెరికా పెట్టుబడులు ఏ మేరకుతే పెరిగాయో, ఆ మేరకు అమెరికా విదేశీ వాణిజ్యంలో లాభకరమైన స్థితిగా పెరుగుతున్నదని, ఈ పరిస్థితికి స్వస్తి చెప్పాలని అన్నారు.

యియత్నాం సమస్య పరిష్కారంమీద, పశ్చిమాసియా సమస్య పరిష్కారం అధారపడి వుందని చెప్పారు.

యియత్నాంలో మారణహోమానికి అమెరికా స్వస్తిచెప్పనిదే, ఏ ప్రపంచ సమస్యా పరిష్కారం కాదని, ప్రపంచంలో అన్ని ఘటనలకు ఇతర ఘటనలతో ఏదోరూపంలో సంబంధం వుంటుందని అన్నారు.

ఆక్రమిత ప్రాంతాలనుండి ఇజ్రాయిల్ సైన్యాలు వైదొలగడం, పరస్పర శత్రు దుర్గలకు అన్ని దేశాలు స్వస్తి చెప్పడం, పరస్పరం అన్నిదేశాలు గుర్తించుకోవటం ద్వారా ఎట్టి సమస్యా సమస్య పరిష్కారం కావాలని అన్నారు.

ప్రస్తుతం ప్రపంచ ద్రవ్య రంగంలో ఎదురవుతున్న సమస్యలకు ఫ్రాన్సు కారణం కాదని, అరిగి బంగారం ప్రాతిపదికపై ప్రపంచ ద్రవ్య వ్యవస్థ నిబంధనలు రూపొందించవచ్చునని అన్నారు.

నవంబరు 18 న పౌండ్ విలువ తగ్గించిన అనంతరం ప్రపంచ ద్రవ్య పరిస్థితిగురించి డిగోల్ వ్యాఖ్యానించటం ఇది మొదటిసారి.

ప్రస్తుతం ఎదురయిన అస్తవ్యస్త పరిస్థితి అంతం కావటానికి, విస్తృతపాతమైన అంతరానికి ప్రయోజనకరమైన అంతర్జాతీయ ద్రవ్యవ్యవస్థ ఏర్పాటుకు బంగారాన్ని ప్రాతిపదికగా తీసుకుంటే మంచిదని అన్నారు.

పశ్చిమాసియా సమస్యా పరిష్కారానికి జెరూసలెమును అంతర్జాతీయ ప్రతిపత్తి ఇవ్వాలని సూచించారు.

కుసుంగోకు చుక్కెదురు

పాట్నా, నవంబరు 27

బీహార్‌పై క్రొత్త గవర్నరుగా నిరంకుశ కేంద్రం రుద్దిన శ్రీ నిత్యానంద కుసుంగోను స్వాగతమిచ్చే నిమిత్తం ఐక్య సంఘటన మంత్రులు ఎవరూ వెళ్ళరాదని నిర్ణయించబడింది. అయితే బీహార్ సంస్కృతీ విధానానికి, మర్యాదకు మచ్చరాకుండేందుకై, బీహార్ ముఖ్యమంత్రి మాత్రం కుసుంగో ఆగమన సమయంలో విమానాశ్రయం వద్దకోలేక రైలుస్టేషనువద్దనో హోంశాఖవారికి మాత్రం అంగీకరించబడింది.

శ్రీ కుసుంగో గవర్నరు హోదాలో డిసెంబరు 4 న పాట్నా రానున్నారు.

ఈ నిర్ణయంనేడిక్కడ 24 గంటలపాటు జరిగిన సంయుక్త విధాయక్‌దళ సమన్వయ సంఘసమావేశంలో తీసుకోబడింది.

ఈ సమావేశానికి ముఖ్యమంత్రి అధ్యక్షత వహించారు.

మంత్రివర్గము, ముఖ్యమంత్రి, సమన్వయ సంఘము మూడూ తిరస్కరిస్తున్నప్పటికీ బలవంతంగా శ్రీ కుసుంగోను గవర్నరుగా రుద్దిన కేంద్రం ఎంతకుతర్కము చాలా తీవ్రంగా పరిగణిస్తున్నదని సమన్వయ కమిటి ఛైర్మన్ పేర్కొన్నారు.

సమావేశానంతరం ఈ విషయాలను కమిటి సభ్యుడు జనసంఘ్ నాయకుడు శ్రీ లాల్ కిషోర్ ప్రసాద్ ఎత్తి కలవారి ముందుకు లిఖిత పూర్వక ప్రకటనలు చదువుతూ విలేకరులకు, హోం మంత్రిత్వశాఖ ఇచ్చిన హామీలను వెనకకు

మిగతా 2 వ పేజీలో

మావో పట్ల నంబూద్రిపాద్ వైఖరి

తిరువనంతపురం, నవంబరు 28

'మావో సేటుంగ్ గొప్ప సిద్ధాంతవేత్త, కార్య సూరుడు, మనలో ప్రతి ఒక్కరం ఆయన రచనల నుండి నేర్చుకోవలసినది ఎంతో కొంత ఉన్నది.' అని కేరళ ముఖ్యమంత్రి మార్క్సిస్టు పార్టీ అగ్ర నాయకులలో ఒకరైన శ్రీ ఇ. యమ్ యస్ నంబూద్రిపాద్ నేడిక్కడ పత్రికా విలేకరులతో మాట్లాడుతూఅన్నారు.

మావో పట్ల మార్క్సిస్టు మంత్రి శ్రీ ఇంచిపిలాలా చేసిన కైవారాలతో మీరు ఏకీభవిస్తున్నారా అని పత్రికా విలేకరులు ప్రశ్నించగా, ఇతరులు చెప్పిన దాని పై వ్యాఖ్యానించడం నాకిష్టంలేదు. మావోసేటుంగ్‌పై నా అభిప్రాయాలను నేను చెబుతాను' అని శ్రీ నంబూద్రిపాద్ అన్నారు.

"మావో సేటుంగ్ అంటే నాకు అపారమైన గౌరవాభిమానాలున్నాయి అయినగొప్ప సిద్ధాంత వేత్త, కార్యశూరుడు. ఆయన నుండి మనలో ప్రతి ఒక్కరం నేర్చుకోవలసినది కొంత ఉన్నది. అంతమాత్రం ఇతరులు వలనే ఆయన కూడా కొన్ని సందర్భాలలో పొరపాట్లుచేయవచ్చునని నేనుభావిస్తున్నాను. తప్పు అనేదే అయిన ఎక్కడ గలదని నేను భావించలేదు. ఆయన అభిప్రాయాలలో కొన్ని పొరపాటు కావచ్చు. నా అభిప్రాయంలో తప్పుగానున్న ఆయన అభిప్రాయాలను స్వీకరించేందుకు నేను సిద్ధంగా ఉండను. అని శ్రీ నంబూద్రిపాద్ అన్నారు.

"ఆయనఅభిప్రాయాలు పెక్కింటిలో నేను భేదిస్తున్నప్పటికీ, మావో అంటే నాకు గౌరవమున్నది. యూనిట్ సమాజాన్ని సమూలంగా మార్చివేసిన ఆయన రచనలను అధ్యయనం చేయాలని, మరీ మరీ అధ్యయనం చేయాలని నేను అభిలషిస్తాను. అందువల, మావో భావనలవల్ల ఇంకనుంచి ప్రకటించే వ్యతిరేక ఉన్మాదాన్ని నేను హర్షించలేను' అని శ్రీ నంబూద్రిపాద్ అన్నారు.

ప్రధాని పర్యటనఖర్చు చెల్లింపుకు మద్రాస్ కాంగ్రెస్ ఆమోదం

భద్రతఖర్చులు మినహా

మద్రాసు, నవంబరు 28

మద్రాసు ఎన్నికల్ప్రచారం నిమిత్తం ప్రధాని పర్యటనఖర్చులను భద్రతఖర్చులను మినహాయించి చెల్లించటానికి నేడు తమిళనాడు కాంగ్రెస్‌కమిటీ అంగీకరించింది

మద్రాసు జనసభలో ప్రతిపక్ష నాయకులు శ్రీ కరుణానిధి ఈ విషయాన్ని తెలిపారు. ఎన్నికల ప్రచారార్థం జనవరిలో ప్రధాని పర్యటనకై 1,10,074 రూపాయలు అర్చయిందని ఆ డబ్బాన్ని రాష్ట్రకాంగ్రెసు కమిటీ బకాయిపడిందని ముఖ్యమంత్రి శ్రీ అన్నాదురై జనసభలో చెప్పినవిషయం పాఠకులకు విదితమే. భద్రతా ఖర్చులు మినహాయించి తాము ఎంతచెల్లించాల్సి వుంటుందో తెలపాల్సిందిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిని తాను కోరానని అతనినుండి సమాధానం రాలేదని శ్రీ కరుణానిధి సభకు తెలియచేశారు.

జనవరి నుంచి అమెరికా దిగుమతి సుంకాల తగ్గింపు

వాషింగ్టన్, నవంబరు 27

దిగుమతి పన్నులపై వచ్చే జనవరి నుంచి అమెరికా ప్రభుత్వం కస్టమ్స్ సుంకాలను తగ్గించనున్నదని. అధ్యక్షుడు జాన్సన్ ఈరోజు ప్రకటించారు.

మలేషియాలో టుంకు వ్యతిరేక వెల్లువ

పోలీసు కాల్పుల్లో 16 గురి బలి:

కిరెస్సీ విలువ తగ్గింపుకు ప్రతిఘటన

కౌలాలంపూర్, నవంబరు 28

మలేషియా డాలరు విలువ తగ్గింపు ప్రతిపాదనకు నిరసనగా దేశమంతటా ఉవ్వెత్తున ప్రారంభమయిన ప్రజా వెల్లువను అణచడానికి టుంకూ అబ్దుల్ రహ్మాన్ ప్రభుత్వం పోలీసుల్ని సైనిక మూకల్ని ఉసికొల్పి యిప్పటికి 16 మందు ప్రాణాలనుబలిగొన్నది

బ్రిటన్ పౌండ్ విలువ తగ్గింపు అనంతరం మలేషియా ప్రభుత్వం తమ కరెన్సీ విలువనుకూడా తగ్గించడానికి నిర్ణయించింది. అయితే దేశ ప్రజలనుండి తీవ్ర వ్యతిరేకత రావటంతో శాంతియుతంగా పనుకడుగు వేసింది

పెనాంగ్‌లో గత మంగళవారం రోజు జరుగుతున్న ప్రజా ప్రదర్శనలను అణచటానికి పోలీసులు దింపి 9 మందిని కౌలాలంపూర్ ప్రభుత్వం పొట్టనబెట్టుకున్నది. అనేక వందల మందిని నిర్బంధించింది. 200 మందికి గాయాలు తగిలి ఆస్పత్రుల్లో చేరారు. పెనాంగ్‌లో కర్ఫ్యూ అమలులో వుంది.

పెనాంగ్‌లో ప్రారంభమైన ప్రదర్శనలు విస్తృతమయి దేశమంతటికీ వ్యాపించాయి. పరిస్థితి ఉద్రిక్తంగావున్నా, అదుపులోనే వుందని టుంకూ రహ్మాన్ విన్న అన్నారు.

ఘోష్ మంత్రివర్గంలో చేరటానికి భట్టాచార్య తిరస్కృతి

రిజర్వు బ్యాంక్ మాజీ గవర్నర్

కలకత్తా, నవంబరు 27

ఘోష్ అధ్యక్షత్వంలో ఏర్పడ్డ బెంగాల్ సంకీర్ణ ప్రభుత్వంలో ఆర్థిక మంత్రిగా ఉండాల్సిందిగా పంపిన కోర్కెను రిజర్వు బ్యాంక్ మాజీ గవర్నర్ శ్రీ పి. సి భట్టాచార్య తిరస్కరించారు.

ఈ విషయాన్ని మంత్రివర్గ ప్రతినిధి ఒకరు పత్రికలవారికి తెలిపారు. ఘోష్ నాయకత్వంలో ఉన్న మంత్రివర్గంలో చేరటానికి ఆయన తన అసమ్మతిని వ్యక్తపరిచారు.

పెర్త్ క్రికెట్

భారత్ పై ఆస్ట్రేలియా ఘనవిజయం

పెర్త్, నవంబరు 28

ఇక్కడ నాలుగు రోజులపాటు జరిగిన భారత - ఆస్ట్రేలియాల మధ్య క్రికెట్ మేచ్ 1 ఇన్నింగ్స్ 20పరుగుల తేడాతో ఆస్ట్రేలియా గెలుపొందటంతో నేడు సమాప్తమయింది.

ఆస్ట్రేలియా 430 పరుగులతో (డ్రా కిక్కిల్ల నష్టం) డిక్లేర్ చేసింది

భారత్ మొదటి ఇన్నింగ్ 299 ఫాలో ఆన్ రెండవ ఇన్నింగ్ 181.

శిల్పిలో విద్యార్థి నాయకుల అరెస్టు

(1 వ పేజీ తరువాయి)

కార్యదర్శి శ్రీ సి కె దండవతే. అఖిలభారత విద్యార్థి ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ జోగీంద్ర సింగ్ దయాళ్ బెంగాల్ విద్యార్థి నాయకుడు శ్రీ రంజిత్‌గుహ, ఢిల్లీ విద్యార్థి నాయకుడు శ్రీ బలరాజ్ సింగ్ ప్రభృతులు ఉన్నారు.

మొత్తం 40 మందిని పోలీసులు అరెస్టు చేశారని, వారిలో అయిదుగురు బాలబాలికలు కూడా వున్నారని తెలియవస్తున్నది.

ఇదిలా వుండగా పార్లమెంటుభవనంపక్క, ఆకాశవాణి కేంద్రం సమీపంలోను పెద్ద ఎత్తున నాయుడ పోలీసు దళాలు గస్తీ ఏర్పాటు చేశారు.

పశ్చిమబెంగాల్ ఐక్యసంఘటన ప్రభుత్వం రద్దుకు నిరసనగా శాంతియుతంగా, ప్రదర్శన జరిపేయని చెప్తున్న 60 మందిని పోలీసులు అరెస్టు చేశారని అరెస్టయినవారిలో అధిక సంఖ్యాకులు విద్యార్థులని యువజన సమాజ్ ప్రతినిధి తెలిపారు.

అహమ్మదాబాదు, నవంబరు 28

బెంగాల్, పార్యానాలో ఐక్యసంఘటన ప్రభుత్వాల రద్దునునిరసిస్తూ ఇక్కడ లా కాలేజ్ సమీపాన "మోర్చాలు" వేయబోతున్న గుజరాత్ ఎస్.ఎస్.పి అధ్యక్షులు శ్రీ సత్యధార్ షాను 21 మంది కార్యకర్తలను నేటి సాయంత్రం పోలీసులు అరెస్టు చేశారు.

నోటీసు

విజయవాడ సూర్యారావుపేట దుర్గయ్య వీధిలోవున్న; (1) శీరపు అప్పలస్వామి. (2) శీరపు అప్పారావు అను మేము ప్రజలు అందరికీ తెలియజేయునది.

మా తండ్రిగారైన శీరపు గురుమూర్తి గారిని సుమారు ఎనిమిది మాసములు క్రితం మా మేనల్లుడు బుచ్చిరెడ్డి సింహాచలం పెండ్లి నిమిత్తం మా తోటివుడు, (1) బాకి నారాయణమ్మ (2) బుచ్చిరెడ్డి అప్పాయమ్మగార్లు తీసుకెళ్ళారు. తిరిగిఇప్పటివరకు వచ్చలేదు. మా తండ్రిగారితో మా అకౌంటు అస్తికి పత్రములరని. మోసంచేసి అన్యాక్రాంతము చేస్తూ వున్నట్లుగా తెలియచున్నది. మా అకౌంటు అస్తికి మాగన్నగాడు మా అన్న దమ్ములు ఇద్దరుపేర్లతో లోగడే బ్రాసివున్నాడు. వాట

ఆంధ్రప్రదేశ్ స్మాల్ స్కేల్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్

బి. 1-174; పతేమైదాన్‌రోడ్, హైదరాబాద్-4

నోటీసు

చేనేత పరిశ్రమకు దిగుమతి చేయబడిన

క్రప్రమ్మోనియం ప్రతినూలు (క్రపెన) పంపిణీ

డైరెక్టర్ ఆఫ్ హాండ్‌లూమ్ అండ్ టెక్స్‌టైల్స్ ఆంధ్రప్రదేశ్ హైదరాబాద్ 4 వారి కోరిక మన్నించి ఆంధ్రప్రదేశ్ స్మాల్ స్కేల్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంటు కార్పొరేషన్ లిమిటెడ్ వారు స్టీల్ ట్రేడింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ నుండి దిగుతి చేసుకుని మొదటిరకం 40 మరియు 60 డినైర్స్ క్రప్రమ్మోనియం నూలు నేతకు చేయుటకు ఉపయోగించుకొనుచున్నారు.

ఆంధ్రప్రదేశ్ స్టేట్‌యందు దిగుమతి చేయబడిన క్రప్రమ్మోనియం నూలు అలాటుమెంటునకు అర్హులైన హాండ్‌లూమ్ వీవింగ్ సొసైటీలు, పేటెంట్ వీవర్స్ అప్రెంటిసీలను చేనేత పనిచేయు వ్యక్తులు మరియు మాతృసంస్థలు, తమ దరఖాస్తులను ఆంధ్రప్రదేశ్ స్మాల్‌స్కేల్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంటు కార్పొరేషన్ లిమిటెడ్, B—1—174, పతేమైదాన్‌రోడ్, హైదరాబాద్ 4 వారికి 7.12.67 తేదీన లేక అంతకు ముందుగా చేసినట్లు అందకోరబడుతుంది. దరఖాస్తుతోపాటు వారి రిజిస్ట్రేషన్ నెంబరు, మగ్గముల సంఖ్య గత సంవత్సరములోని అలాట్‌మెంట్ వివరాలు తెలుపవలెను. దరఖాస్తులను డైరెక్టర్ ఆఫ్ హాండ్‌లూమ్స్ ఆంధ్రప్రదేశ్, పోస్టుబాక్సు. హైదరాబాద్-4 వారికి మరియు డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ కోఆపరేటివ్ సొసైటీస్ లేక వారి సర్కిలుకు చెందిన అసిస్టెంటు డైరెక్టర్ ఆఫ్ హాండ్‌లూమ్స్ అండ్ టెక్స్‌టైల్స్ వారికి పంపవలెను.

శాశ్వతికముగా నిర్ణయించబడిన రేటు సహకారం, మగ్గము ఒకటికి రు 40 వంతున, దరిమిలా పరిశీలించుకొను వర్తతి పై. పూర్తి మొత్తమును డిమాండ్ డ్రాఫ్టును దరఖాస్తుకు జతపరచవలెను. మొదటి రకం 40 డినైర్స్ నూలు శాశ్వతిక ధర 1 కి. గ్రా. నకు రు 13/ మొదటి రకం 60 డినైర్స్ నూలు శాశ్వతిక ధర 1 కి. గ్రా. నకు రు 40/. సేల్స్‌టాక్స్ ఎంట్రీ ఛార్జీలు అదనం. సింగిల్ డినైర్స్ లేక అంతకు డినైర్స్‌లో ఏది కోరుకొనేది స్పష్టముగా తెలుపవలెను. దరఖాస్తులకు కావలసిన వాటిని సరిచూచి చేయుటకు అన్ని ఏర్పాట్లు చేయబడినవి. కాని పూర్తి యివ్వబడును. ఒక్కొక్క క్యాలుగిరి రోయ్ పరిమాణాన్ని అనుసరించి అలాట్ చేయబడును. రాజేంద్రనగర్ స్పిన్నింగ్ మిల్స్ వనస్థలిపురం, హైదరాబాద్-18 వద్ద నూలు తెప్పించుకొనవలెను.

అసంపూర్తి దరఖాస్తులు, వాయిదాలో చేరిన మరియు పూర్తి వివరాలు డిమాండ్ డ్రాఫ్టు జతపరచని దరఖాస్తులు నిరాకరింపబడును. డైరెక్టర్ ఆఫ్ హాండ్‌లూమ్స్ అండ్ టెక్స్‌టైల్స్ హైదరాబాదు వారు చేయు అలాట్‌మెంటునకు గాంధీ నూలు జారీ చేయబడును. నిరాకరించిన దరఖాస్తులు, చెల్లించిన మొత్తములను 20.12.67 తేదీన వారు పంపబడును. పర్తీ పత్రాలు పంపబడవు.

హైదరాబాదు, తేది 25—11—67 } మేనేజింగ్ డైరెక్టర్

తిరుమల తిరుపతి దేవస్థానములు : తిరుపతి

టెండరు నోటీసు

R. O. C. No. Adv. 51/EE/67 D/ 24-11-1967

ఈ దిగువ పనులు చేయుటకు రిజిస్టరు కంట్రాక్టర్ల నుండి సీలువేసిన టెండర్లు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు, తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి వారికి కోరబడుతున్నవి. టెండర్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, తిరుమల తిరుపతి దేవస్థానములు తిరుపతి వారికి 20.12.1967 వ తేదీ మధ్యాహ్నం 3 గంటల వరకు లేదా అర్హులైనవారి చేతనున్నట్లు పంపవలయును. టెండరు డాక్యుమెంట్లను, వారి ఆఫీసు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లోనూ లేదా ఆంధ్ర బ్యాంకు లిమిటెడ్‌లోనైనా చెల్లించి అతనూ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి వారికి పంపి టెండరు స్వీకరించుటకు తుది గడువు ముందుగానే ఆఫీసు పనిచేయు రోజులలో పొందవలెను. ఏ కారణము చూపకనే ఏటెండరునైనా లేదా అన్ని టెండర్లను నిరాకరించు అధికారము టెండరు ఆమోదించు అధికారికి కలదు

వ. నెం.	పని పేరు	పని విలువ	ఎర్నెస్టుమనీ డిపాజిట్	పని పూర్తిచేయు కాలము	టెండరు ఫారము వెల
1	2	3	4	5	6
1.	టి. ఆర్. నెం 128 2/0 నుంచి 6/0 వరకు మాడ్ రోడ్‌కు 1" మందము కన్నా ముందుగా మిక్స్ చేయబడిన చిప్స్ వరచుట.	40,400/-	1,010/-	4 నెలలు	5/-
2.	టి ఆర్. నెం. 129 - అలిపిరినుంచి 2/0 మైలు వరకు మాడ్ రోడ్‌కు సీ కోట్ చేయుట	17,700/-	450/-	2 నెలలు	5/-
3.	టి ఆర్. నెం 130 - అలిపిరి వద్దనున్న 'A' టైపు క్వార్టర్లకు వీధి దీపములతోపాటు L. T. ఓవర్ హెడ్ లైన్లు వేయుట	19,500/-	490/-	2 నెలలు	5/-
4.	టి. ఆర్. నెం. 131. తిరుమలలో వి రెండవ పరంపర పన్న 'B' టైపు క్వార్టర్లకు వీధి దీపములతోపాటు L. T. ఓవర్ హెడ్ లైన్లు వేయుట	21,100/-	530/-	2 నెలలు	5/-
5.	టి. ఆర్ నెం 132. కర్నూలులోని ఎమ్ హనుమంతుని వద్ద సత్రము నిర్మించుట	2,42,100/-	6,100/-	18 నెలలు	10/-
6.	టి. ఆ . నెం. 133. బెంగళూరులోని గాయత్రీ దేవిపార్క్ ఎక్స్‌టెన్షన్ వద్ద వున్న టి. టి. డి. స్థలములో ఆర్మమెంటల్ కాంపౌండ్ గోడ నిర్మాణము చేయుట	22,500/-	560/-	3 నెలలు	5/-
7.	టి. ఆర్. నెం. 134. తిరుపతి డి. పి. డబ్ల్యు స్టోర్సునకు ఎలక్ట్రికల్ కేబిల్సు సప్లయి చేయుట	76,000/-	1,900/-	ఒక నెల	5/-
8.	టి. ఆర్. నెం 135. తిరుపతి డి. పి. డబ్ల్యు. స్టోర్సునకు ఎలక్ట్రికల్ వీధి దీపములు సప్లయి చేయుట	30,000/-	750/-	ఒక నెల	5/-

(సం.) యస్. చెంచ్‌రాజు,
వర్. ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

భారత్‌జట్టు ఇన్నింగ్సు ఓటమి పొందే సూచన; 128 పరుగులు

పెర్త్, నవంబరు 27

భారత వెస్ట్ ఆస్ట్రేలియా క్రికెట్ జట్టుల మధ్య ఇక్కడ జరుగుతున్న 4 రోజుల టెస్టుమ్యాచ్ పోటీలో భారతజట్టు ఈరోజు మూడో రోజు ఆట తొలిరోజే నడుమనే రెండవ ఇన్నింగ్సులో 6 వికెట్ల నష్టానికి 121 పరుగులను మాత్రమే చేయగలిగింది.

అంతకు ముందు భారతజట్టు మొదటి ఇన్నింగ్సులో 238 పరుగులు చేసి అందరూ అవుటయ్యారు. ఇంజనీర్ అద్భుతంగా ఆడి 128 పరుగులను సాధించినప్పుడు పోతే భారతజట్టు ఈ స్కోరుకూడా చేయలేక గెలిచి వుండేదేమో. ఇంజనీర్ తన 128 పరుగులను 240 నిముషాలలో సాధించాడు. ఇందులో 11 బౌండరీలు. మొత్తం 88 పరుగులు పరుగులు మీద ఇంజనీర్ తన 5 వ వికెట్టు 174 పరుగులు సాధించాడు మొన్న గాయపడిన బోర్డే 36 ఇన్నింగ్సు ఆడలేదు.

వెస్ట్ ఆస్ట్రేలియా జట్టు మొదటి ఇన్నింగ్సు 5 వికెట్లకు 480 పరుగులు చేసి డిక్లేర్ చేయడంవలన భారత జట్టు ఫాలో ఆన్ ఆడక తప్పలేదు.

భారతజట్టు మొదటి ఇన్నింగ్సులో వలెనే, రెండవ ఇన్నింగ్సులో కూడా మొదటి పరుగులు బాట్సుమన్ వెస్ట్ ఆస్ట్రేలియాలో ఇవుంచు కామ్‌గాన్సన్ ఇవుంగు బాటికి తట్టుకోలేకపోయారు. మొదటి వికెట్లు 43 పరుగులకే పోయాయి. అయితే తరువాత వచ్చిన బోర్డే కొంతవరకు నిలద్రొక్కుకుని 53 పరుగులు చేశాడు.

వెస్ట్ ఆస్ట్రేలియా ఇవుంచు కామ్‌గాన్సన్ ఈ పోటీలో ఇంతవరకు 7 వికెట్లు (మొదటి ఇన్నింగ్సులో 4, రెండవ ఇన్నింగ్సులో 3) నష్టపరచాడు. ఇందుకు 122 పరుగులను మాత్రమే అతడు ఇచ్చాడు.

భారతజట్టు రెండు ఇన్నింగ్సులలో కలిపి ఇంతవరకు 420 పరుగులను మాత్రమే చేసి, వెస్ట్ ఆస్ట్రేలియా మొదటి ఇన్నింగ్సు స్కోరుకన్న కంటే 60 పరుగులు వెనుక పడివుంది. ఇంకా 4 వికెట్లు మాత్రమే వున్నాయి. అందులో ఎడమచేతి వాటమే గాయపడినందువల్ల ఆడటంలేదు. అందువల్ల 2 వికెట్లు మాత్రమే చేతిలోవున్న భారతజట్టు ఇన్నింగ్సు ఓటమిని తప్పించుకోవాలంటే భగీరథ ప్రయత్నమే చేయాల్సివుంటుంది

రాష్ట్ర బాడ్మింటన్ పోటీలు: డిసెంబరు 29 నుండి ఆకివీడులో

ఆకివీడు, నవంబరు 26

డిసెంబరు 29 నుండి జనవరి 1 వరకు స్వర్గీయులైన అయ్యన్న మెమోరియల్ కి వ ఆంధ్రరాష్ట్ర బాడ్మింటన్ పోటీలు ఎర్రంగోదావరిజిల్లా ఆకివీడులో జరుగుతాయి.

ఈ పోటీలో గెలుపొందినవారికి రు. 400 విలువగల రోలింగ్‌కప్పు, రు. 150 విలువగల ఎర్నెస్టెంబుకప్పు, రు. 50 విలువ జేసే కప్పులు, రు 25 విలువజేసే 6 కప్పులు ఇస్తారు.

రన్నర్పుకు రు 40 విలువజేసే 5 కప్పులు పరిశోన్ని ప్రత్యేక బహుమతులు ఇస్తారు

ఈ పోటీలో పాల్గొన దలచిన వారు డిసెంబరు 11 వ తేదీలోగా శ్రీ వుంటర్ అయ్యన్న మెమోరియల్ కమ్మిటీ ఆకివీడు, పశ్చిమ గోదావరిజిల్లా అడ్రసుకు తమ దరఖాస్తులు పంపాలి

మొయినుద్దౌలా క్రికెట్ పోటీ

హనుమంతసింగ్. ముఖర్జీ చేసెంచరీలు

హైదరాబాదు నవంబరు 27

ఇక్కడ జరుగుతున్న మొయినుద్దౌలా గోల్డ్ కప్పు క్రికెట్ పోటీలో స్టేట్ బాంకు జట్టు, మొదటి ఇన్నింగ్సులో కోల్పోయి జట్టు నివులింగసు దులకన చేసి 318నిముషాలలో 5 వికెట్ల నష్టానికి 420 పరుగులు చేసి డిక్లేర్ చేశారు.

ఈరోజు రెండవరోజు ఆట ఆలస్యమైనందుకు కోల్డ్‌స్టాట్టు రెండవఇన్నింగ్సులో 20 నిముషాల బాటింగ్‌లో 18 పరుగులు చేసి ఒక వికెట్ నష్టపోయారు.

స్టేట్ బాంకు జట్టు మొదటి ఇన్నింగ్సులో 3 వ వికెట్టుకు హనుమంతసింగ్, ముఖర్జీలు కలి 145నిముషాలలో 226పరుగులు చేశారు. ముఖర్జీ 113 పరుగులు. హనుమంతసింగ్ 162 పరుగులు చేశాడు. ముఖర్జీ 147 నిముషాలలోనూ, హనుమంతసింగ్ 138 నిముషాలలోనూ తమ సెంచరీలను చేశారు ముఖర్జీ 260 నిముషాలపాటు, హనుమంతసింగ్ 203 నిముషాలపాటు ఆడారు.

• • •

హైదరాబాదు, నవంబరు 27

దక్షిణ మండల అంతర్విశ్వ విద్యాలయ బాస్కెట్‌బాల్ పోటీలలో ఉస్మానియా జట్టును 30-47 పాయింట్లలో ఓడించి కేరళ వాంపియన్‌షిప్ గెల్చుకున్నది.

జనకాంగ్రెస్ భారతీయ క్రాంతిదళ్ విలీనం

లక్నో, నవంబరు 27

జనకాంగ్రెస్ రాష్ట్ర కార్యవర్గం నేడిక్కడ సమావేశమై భారతీయ క్రాంతిదళ్‌లో కలిసిపోవాలని నిర్ణయించుకొన్నది. భారతీయ క్రాంతిదళ్ యొక్క ఉత్తరప్రదేశ్ యూనిట్‌గా పని చేయటానికి నిర్ణయించింది.

కేంద్రప్రభుత్వం కాంగ్రెసేతర రాష్ట్రాలైన బెంగాల్, హరియానాలకు అవలంబిస్తున్న వైఖరిని వ్యతిరేక విధానాల నందర్భంగా ఇది అవసరమని దీని అధ్యక్షుడు పేర్కొన్నాడు. నవంబరు 29 న లోక్‌దళ్ అధ్యక్షులు చరణ్‌సింగ్ కూడా లోక్‌సభ్యులు కూడా పాల్గొన్నారు.

అమెరికా రక్షణ మంత్రి రాజీనామా?

వాషింగ్టన్, నవంబరు 27

అమెరికా రక్షణ మంత్రి మెక్‌నమారా వచ్చే ఏడాది తన పదవికి రాజీనామా యిచ్చి (నవంబర్ 27) అధ్యక్షపదవిని చేపట్టాలని డిమాండ్ ఇలమైన పదవులువ్యాపించాయి. అధ్యక్షి కార్యాలయం ప్రతినిధి తన కీ విషయం గురించి ఎటువంటి సమాచారం లేదని అన్నారు. అయితే ఆ ప్రతినిధి ఈ వదంతులను ఖండించలేదు.

చైనాపై ప్రతీకార చర్యలకు ఆలోచన

మాజీ కాన్సులేట్ జనరల్ భవనం స్వాధీనంపై కోక్‌సభలో మంత్రి వెల్లడి

న్యూఢిల్లి, నవంబరు 27

షాంఘైలోని భారత మాజీ కాన్సులేట్ జనరల్ భూమిని భవనాలను స్వాధీనం చేసుకొన్న చైనా దుర్మార్గవైఖరి పట్ల ప్రతికారంగా యోచనలు చేస్తున్నట్లు భారత ఎదుట్వం ఆలోచిస్తున్నదని పార్లమెంటు వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ సాగర్ నేడు లోక్‌సభలో చెప్పారు.

శ్రీ వై. డి శర్మ ప్రశ్నకు జవాబు సమాధానం చెబుతూ పెకింగ్‌లోని అధికారులకు భారత దేశం నిరసన తెలియచేసినదని అన్నారు

అయితే ఇంకా యే చర్యలు తీసుకోనున్నారో చెప్పడానికి మంత్రి నిరాకరించారు.

ఈనెల 27 వ తేదీన కామారెడ్డిలో శ్రీ. కళ సంక్షేమ వారోత్సవాలకు రెవిన్యూ దేవినల్ ఆఫీసర్ ప్రారంభోత్సవం చేశారు.

కోరమండల్ ఫెర్టిలైజర్స్ ఫ్యాక్టరీ దినెంబరు 10 వ తేదీన ఉపరాష్ట్రపతి శ్రీ మూర్తి ప్రారంభోత్సవం జరిపినప్పుడు భారత రైతు పరిస్థితిగా అనకాపల్లి వాస్తవ్యుడు రైతు అయిన శ్రీ గాంధి రామమూర్తి శెట్టి శ్రీ మూర్తికి తోడుగా వ్యవహరించారు. శ్రీ రామమూర్తి, చెరకు పండించడంలో జిల్లా బహుమతి పొందిన వారు

చక్కెరపై పాక్షిక కంట్రోలు దుష్ఫలితం

బ్లాకు మార్కెట్టు ఎరకన్నా కిలోకు 33 పైసలు హెచ్చు

హైదరాబాదు, నవంబరు 27

బహిరంగ మార్కెటులోకి చక్కెర ఉత్పత్తిలోని 40 శాతం అమ్మకానికి రావడంతో మనుపు బ్లాకు మార్కెట్‌లో కిలో రు. 3.33 కు అమ్మిన చక్కెర బహిరంగంగా రు 3.56 కు అంటుగారాలో అమ్ముతున్నారు. ఇప్పటివరకున్న బ్లాకు విల్వలన్నీ బహిరంగ మార్కెట్ లోకి వచ్చేశాయి

ఈనెల 23 వ తేదీనుండి చక్కెర ఉత్పత్తి పాక్షికంగా కంట్రోలును మొత్తం పనిచేసింది 60 శాతం చక్కెర ఉత్పత్తులను రేషన్ కార్డులపై కిలో ఒక్కంటికి రు 1.79 పైసలకు అమ్ముతున్నారు. చక్కెరలో నిజమైన కొరత ఉందని ఫ్యాక్టరీలు వస్తున్నాయి.

తిరుపతి ఓరియంటల్ కళాశాల విద్యార్థుల నిరవధిక సమ్మె

తిరుపతి నవంబరు 23

తిరుపతి ఓరియంటల్ కళాశాల విద్యార్థులు తమ సమస్యల పరిష్కారం కోసం నిన్నటి నుండి నిరవధిక సమ్మె ప్రారంభించారు.

మార్చి, సెప్టెంబరులలో పరీక్షలు జరిపించాలనీ, విద్యార్థుల్ కోర్సు కు సంబంధించిన ప్రిలిమినరీ, ఫైనల్ పరీక్షలను గ్రూపులవారీగా విభజించాలనీ, సంస్కృతం సర్టిఫికేట్సును తెలుగు విద్వాన్ కోర్సులో పెంచిన సంస్కృత గ్రంథాన్ని తొలగించాలనీ, ప్రోజెక్ట్ బాయి టిక్స్ పేపర్లలో గ్రంథములను తగ్గించాలనీ, కోర్సు ముగిసిన వెంటనే కాన్వొకేషన్ జరిపి డిగ్రీలను బహూకరించాలనీ కోరుతున్నారు.

విశ్వవిద్యాలయ అధికారులు రెండుసంవత్సరాలుగా పై కోర్కెల కోసం అందోళన చేస్తున్నా పట్టించుకోనందున, గత్యంతరం లేక సమ్మెను వాయిదావేయనివల్లనూ విద్యార్థులు తెలియజేస్తున్నారు.

• • •

ఉత్తర వియత్నాం అధ్యక్షులు హోచిమిన్ శీఘ్ర అస్వస్థతకు గురియై మంచంమీద వుంటే. పరిపాలనా వ్యవహారాలు మాత్రం నార్మల్‌గా నే వుంటాయని వార్తానంస్థ ఇటీవల తెలిపింది.

సోవియట్‌కు అమెరికా, బ్రిటన్‌ల నిరసన

తమ దౌత్య ఉద్యోగుల్ని పట్టుకు సోదాచేసినందుకు

లండన్ నవంబరు 27

తమ రాయబార కార్యాలయాల్లో పనిచేసే సైనిక వ్యవహారాల పరిశీలకుల్ని కిడ్నాప్ చేసి సోవియట్ అధికారులు పట్టుకొని, పట్టించినందుకు, వారిని సోదాచేసినందుకు అమెరికా, బ్రిటన్‌లు సోవియట్ యూనియన్‌కు అసంతృప్తి తెలిపాయి.

సోవియట్ అధికారులు యిలా చేయడం దౌత్య సంబంధాలను భంగపరచినవి అన్నాయి అమెరికా, బ్రిటన్ దౌత్య అధికార్లు నిర్బంధం. సోదా వార్తను గతవారం న్యూయార్క్ ప్రకటించింది

నవంబరు 17 న యీ సంఘటన జరిగిందని బ్రిటిష్ విదేశాంగశాఖ తెలిపింది

అంతర్జాతీయ సమస్యలపై భారత్‌తో నేపాల్ సహకారం

న్యూఢిల్లి, నవంబరు 26

అంతర్జాతీయ సమస్యలపై నేపాల్ సహకారం కోరిన పక్షంలో భారత ప్రభుత్వంతో సహకరించడానికి నేపాల్ సిద్ధంగా వున్నదని రాజ్‌కోటి నూతన నేపాల్ రాయబారి శ్రీ తెయర్. సింగ్ నేడిక్కడ చెప్పారు.

ఇంతో నేపాల్ యువ రాజ్యాంగాభివృద్ధి ఉత్సవం సందర్భంగా భారత్-నేపాల్ మైత్రి సంబంధాలు ఏర్పాటుచేసిన విందులో ప్రసంగిస్తూ ఆయన పై విషయం చెప్పారు. భారత నేపాల్ దేశాల మధ్య స్నేహ సంబంధాలను దృఢతరం చేయడానికి తన వంతు అవకాశాల మేరకు చేయగలిగినంత చేస్తానని ఆయన చెప్పారు.

ఉభయ దేశాల మధ్య స్నేహాన్ని, పరస్పర అవగాహనను పెంపొందించేందుకు కృషి చేస్తున్న మైత్రి సంఘానికి సహాయ పడగలనని శ్రీ సింగ్ చెప్పారు.

ఈ ఉత్సవాన్ని డాక్టర్ రాంమనోహర్ సింగ్ ప్రారంభించారు.

నేపాల్ సహజ వనరుల అభివృద్ధికి భారత్ ఇస్తున్న సహాయాన్ని ప్రస్తావిస్తూ డాక్టర్ కె. యల్. రావు ప్రసంగించారు.

తెక్కలి సమితి ఉపాధ్యాయుల సర్వ సభ్య సమావేశం

తెక్కలి, నవంబరు 27

శ్రీకాకుళంజిల్లా తెక్కలి సమితి ప్రాథమికోపాధ్యాయుల సర్వసభ్య సమావేశం శ్రీ లక్ష్మీనారాయణ అధ్యక్షతన ఈ నెల 26వ తేదీన ఇక్కడ జరిగింది.

వరకు జిల్లాఉపాధ్యాయ సంఘ కార్యదర్శి శ్రీ బాలకృష్ణయ్య, ఎ. పి. టి. యు సి ఉపాధ్యక్షులు శ్రీ దాస్, కార్యదర్శులు శ్రీయుతులు నాగభూషణరావు, కృష్ణమూర్తి హాజరైనారు.

చాలా కాలంగా అవరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయుల సమస్యలను పి. డి. ఎఫ్ దృష్టికి తీసుకవచ్చేందుకు ఒక ప్రతినిధి వర్గాన్ని నియమించారు. ఈ నెల 28వ తేదీనాటి, గత సెప్టెంబరు, అక్టోబరు నెలల వేతనాలు, గత ఉపాధ్యాయులకు అందే విధంగా చేయవలసిందిగా రాష్ట్ర ముఖ్యమంత్రికి, విద్యామంత్రికి, పంచాయితీరాజ్ మంత్రికి, విద్యాశాఖ డైరెక్టరుకు టెలిగ్రాంద్వారా అందజేశారు. ఎడ్యుకేషనల్ విరమణ వయస్సును 60 సంవత్సరాలు ఉండాల్సిందిగా అందులో పేర్కొన్నారు.

గతనెలకు వేతనాలు 28 వ తేదీవరకు తమకు అందనట్లయితే సర్వసభ్యులా అందోళన జరిపేందుకు నిశ్చయించారు.

పదవుల్లోవున్న వ్యక్తుల అవినీతి నిరోధన

కేరళ ఐక్య సంఘటనచే ముసాయిదా బిల్లు ఆమోదం

కొచ్చిన్, నవంబరు 27

మంత్రులతో సహా అన్నిరకాల దాస్యత గల పదవులలోవున్న వ్యక్తులలోనూ అవినీతిని శాసనసభలో తప్పక చేయటం ద్వారా అరికట్టేందుకు ప్రాతిపదికగా కేరళ ఐక్య సంఘటన సమన్వయ సంఘపు ఉపసంఘం ఒక ముసాయిదాను నేడు తయారు చేసింది

ఈ ఉపసంఘంలో కేరళ ఎన్ ఎస్ ఎస్ అధ్యక్షులు శ్రీ కె. చంద్రశేఖరన్, ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్, కేరళ కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ అచ్యుతమేనన్ వున్నారు. శ్రీ చంద్రశేఖరన్ ఈ ఉపసంఘానికి కన్వీనరు.

శ్రీ కె. చంద్రశేఖరన్ చేసిన ప్రతిపాదనను ఉపసంఘంలో మిగతా ఇద్దరు సభ్యులూ కూడా బర్తించి ఒక అంగీకార ఏకగ్రీవాభిప్రాయానికి వచ్చారు.

జనవరి 8 వ తేదీన ప్రారంభమయ్యే కేరళ శాసనసభా సమావేశంలో ఈ ప్రతిపాదన ప్రాతిపదికపై, రాష్ట్ర న్యాయశాఖ రూపొందించగల ముసాయిదా బిల్లును ప్రతిపాదిస్తారు.

మంత్రులు, మాజీ మంత్రులు, శాసన సభ్యులు, పార్లమెంటు సభ్యులు, రాజకీయ నాయకులు, అని స్థానిక సంస్థల అధ్యక్షులు, సహకార సంస్థల అధ్యక్షులు తదితర బాధ్యతగల పదవులలోవున్న వ్యక్తులందరికీ ఈ చట్టం వర్తించేలా రూపొందించబడుతుంది

మలేషియా కువరదలు

కౌలాలంపూర్, నవంబరు 27

మలేషియా తూర్పుతీర ప్రాంతాన్ని ముంచివేసిన వరదలవల్ల ఆ ప్రాంతంలోని 12 వేలమంది ప్రజలు నిర్వాసితులయ్యారు. వరదల గురయిన నాల్గు రాష్ట్రాలలో కేంద్ర పరిపాలనా అత్యవసర స్థితిని ప్రకటించింది.

వైన్యానికి చెందిన హెలికాప్టర్లు, ఎడతెగని వరదబాధితుల్ని సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నాయి.

కెలాంటన్ రాజధాని కోటాబహ్రూ మీగతా ప్రదేశంతో సంబంధాలు పూర్తిగా తెగిపోయాయి

రెవిన్యూ మంత్రిచే శ్రీకాకుళం; విశాఖ జిల్లాల పర్యటన

హైదరాబాదు నవంబరు 27

విశాఖ శ్రీకాకుళంజిల్లాలో కరువు పరిస్థితులు పరిశీలించేందుకు రాష్ట్ర రెవిన్యూ మంత్రి శ్రీ వి. వి. రాజు నేడు ఇక్కడి నుండి బయలుదేరారు.

అయూబ్ కిసింజర్ చర్చలు ప్రారంభం

న్యూఢిల్లీ, నవంబరు 27

పశ్చిమ జర్మనీ ఛాన్సలర్ కిసింజర్, పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ మధ్య సంభాషణలు రావల్పిండిలో నేడు ప్రారంభం అయినాయి

భారత - పాకిస్తాన్ దేశాలమధ్య పరిష్కరించ వలసిన సమస్యలు ఏమి లేవని, వివిధ రంగాలలో సహకార అభివృద్ధి గురించి ప్రధానంగా చర్చలు జరుగుతున్నాయని, పాకిస్తాన్ రేడియో ప్రకటించింది

అంతకుముందు కిసింజర్ గౌరవార్థం ఏర్పాటు చేసిన విందులో అయూబ్ ప్రసంగిస్తూ, కాశ్మీర్ సమస్యపై భారత దేశంతో గల వివాదంలో తమని బలపర్చవలసిందిగా కిసింజర్‌ను కోరారు.

జర్మన్ - పాకిస్తాన్‌మధ్య వాణిజ్య రంగంలోగల అసమానతలను తొలగించేందుకుగల మార్గాల అన్వేషణకు నిపుణుల కమిటీని నియమించాలని అంతకుముందు కిసింజర్ పత్రికల వారితో మాట్లాడుతూ అన్నారు

ఇరుదేశాలమధ్య గల వాణిజ్యం గురించి అయూబ్ కిసింజర్‌ల ఈరోజు చర్చలు జరుపుతారని తెలుస్తోంది.

హైదరాబాద్, నవంబరు 25

వర్ధిత రహదారుల అభివృద్ధికి, అందనగరాలలోని ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించేందుకు ట్రాఫిక్ ప్రణాళికను రూపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం 8 మంది నిపుణులతో సమగ్రపథక సంస్థను నియమించింది ఈ సంస్థ డైరక్టర్‌గా పోలీసుకమీషనర్ వుంటారు.

తెనాలి సమీపాన మూలపడ్డ స్వెట్లానా గ్రంథం

ప్రచురణకర్తల ఆశాభంగం

న్యూయార్క్, నవంబరు 28

అక్టోబరు రష్యన్ విప్లవం తరువాత, 'ఇనుపతెర వెనుక' గాదలు ఊపిన పెద్ద దుమారం లేకపోయినా సోవియట్ యూనియన్ మీద బుర్ద దంపడ్డునని ప్రపంచ పెట్టుబడిదారీ వర్గాలు వేసుకున్న ఒక బృహత్ పథకం అడ్డం తిరిగింది.

స్వదేశ పరిత్యాగం చేసి వచ్చి అమెరికాలో ఆశ్రయం పొందిన స్వెట్లానా స్వతంత్ర స్వభావం పేరిట అచ్చయిన యీ గ్రంథం అమ్ముడుపోక మూలపడిందని న్యూయార్క్ టైమ్స్ న్యూస్ వీక్ వెల్లడించింది. అమ్ముడవకపోగా దిగజారిపోయిన యీ గ్రంథ ప్రతులు వేల సంఖ్యలో ఓడలమీద, లండన్, న్యూయార్క్‌ల్లో ప్రచురణకర్తలకు తిరిగి వస్తున్నవని ఆ పత్రిక రాసింది.

ఇంతవరకూ రష్యా గురించి తెలియని ఎన్నో రహస్య విషయాలు యీ గ్రంథంతో బయటపడతాయని ఆశించిన అమెరికన్ పాఠకులు, తీవ్ర ఆశాభంగం కల్గించి అని న్యూవీక్ తెలిపింది.

ఈ గ్రంథం పుస్తకరూపంలో వెలువడక ముందే తమ పత్రికల్లో ధారావాహికంగా ప్రకటించుకునేందుకు అమెరికాకు చెందిన న్యూయార్క్ టైమ్స్ లైఫ్ పత్రికలు రద్దు మొత్తం చెల్లించాయి. హార్పర్ అండ్ రో అనే ఒక పెద్ద గ్రంథ విక్రయ సంస్థ 1 15 000 పరుగును విల్లర్‌గా వున్న కాం దుకాణాలకు విడుదల చేసింది. వాటి అమ్మకం దారా ఆశాభంగం కల్గించిందని విశ్లేషకులు తెలియచేశారు.

శ్రీ జి. కామరాజు కుమారుని వివాహం

మద్రాసు, నవంబరు 28

మద్రాసు రాష్ట్రమంత్రి శ్రీ వి. వేణుగోపాల్ (మైసూరు పెద్దిలైజు కంపెనీ) కుమార్తె చి॥ మైత్రికి విజయవాడలో వి వార్డాపర్స్ మేనేజింగ్ డైరెక్టరు శ్రీ కామరాజు కుమారుడు చి॥ సుందరాజుకు మద్రాసులో నవంబరు 27వ వివాహం జరిగింది. వివాహానికి అనేకమంది ప్రముఖులు విచ్చేశారు.

రాజా జయలక్ష్మి అండ్ పార్టీ గానకచేరీ ఏర్పాటుచెయ్యబడింది.

కావలెను

మేనేజర్లు, సూపర్‌వైజర్లు, అకౌంటెంట్లు, విలేకరులు, పత్రికలు తెలుగు జిల్లాలు అన్ని పాంతములందు పనిచేయుటకు కావలయును. జీతము మొదలైన వివరములకు స్వంత చిరునామా కల్గిన కవరుతో దరఖాస్తు చేయండి.

బాక్స్ నెం. 91

C/o విశాలాంధ్ర, విజయవాడ-4

పోయినది

విజయవాడ-కొత్తగూడెం ప్రయాణములో S. S. L. C. రికార్డు (నెం. 24005-E) పోయినది. దొరికినవారు యీ క్రింది అడ్రసుకు పంపిన బహుమతి యివ్వబడును.

యం యం గాంధి,
C/o యం. సీతారామయ్య, రామాలయం కొత్తగూడెం జిల్లా.

కొత్తగూడెం డిస్ట్రిక్టు మున్సబుకోర్టులో

E. P. No. 14 of 1967 in D. S. No. 14 of 1965

Between—
State Bank of Hyderabad Kottagudem Branch } DHR
(1) M/s S. Venkatramaiah & Co
(2) S. Venktramaiah
(3) K. Seetaramaiah
ప్రతివాదులు J. D. Rao

పై నెంబరు డిక్రీదారి. వారంటు అమలు జప్తులు వగైరాలు వసూలు నిమిత్తం యిందలి నెం. (2) వ ప్రతివాది శాలూరు యిల్లు మరియు షెడ్యూలు దాఖలు స్థిరాస్తి కొన్నవారి మధ్య తి 5.1.1968 శేదీన పగలు 11 గంటలు లగాయతు వేలం వేయబడును. పాడదలచినవారు పాడుకొనవచ్చును.

షెడ్యూలు :

అమ్మంతిల్లా కొత్తగూడెం శాలూకా, కొత్తగూడెం సబ్‌రిజిస్ట్రారు యిలాకా, కొత్తగూడెం కాలనీ, మేడరపల్లిగాని నెం (2)వ ప్రతివాది శాలూరు వేలం క